మిడ్డేమీల్స్‌ను నాణ్యంగా అందించాలి

ప్రజాశక్తి - తాళ్లపూడి

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద పాఠశాలల్లోని విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని నాణ్యంగా, రుచికరంగా అందించాలని కలెక్టర్ పి.ప్రశాంతి సిబ్బందిని ఆదేశించారు. సిఎం పర్యటన నేపథ్యంలో సోమవారం మలకపల్లికి వచ్చిన ఆమె గ్రామంలోని శ్రీ మద్దుకూరి వేణుగోపాలకృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. మిడ్డే మీల్స్‌ను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కలెక్టర్‌తో పాటు జెసి, ఆర్‌డిఒ తదితరులు సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు.

అన్నదాతపై కానరాని కనికరం

- ధాన్యం బకాయిలు అందక వస్తలు
- సగం ఆయకట్టుకే 'ఎత్తిపోతల' నీరు
- నేటికీ కొలిక్కిరాని అన్నదాత సుఖీభవ జాబితా

రైతుల ఆందోళనల నేపథ్యంలో రోడ్డుపై ఉన్న ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్న కూలీలు(ఫైల్)

ప్రజాశక్తి - కొవ్వూరు

జిల్లాలో రైతులు ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ధాన్యం విక్రయంలో ఇబ్బందులను చవిచూశారు. ధాన్యం కొనుగోలు కోసం రోడ్డెక్కి ధర్నాలు చేశారు. అమ్మిన ధాన్యానికి నేటికీ సొమ్ములు రాక మరోమారు ఆందోళనలకు దిగారు. అన్నదాత సుఖీభవ పథకం అమలు కాక, బ్యాంకుల రుణాలు అందక అప్పులపాలయ్యారు. మరోవైపు మద్దతు ధర కరువై నష్టాల ఊబిలో చిక్కుకున్నారు. సిసిఆర్‌సి కార్డులు సైతం ఇంకా అందక కౌలుదారులు అయోమయంలో పడ్డారు. నేడు జిల్లాకు వస్తున్న సిఎం సానుకూల ప్రకటన చేస్తారని వారంతా ఆశగా ఎదురుచూస్తున్నారు.

సగం ఆయకట్టుకే 'ఎత్తిపోతల' నీరు

కొవ్వూరు నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాలపైనే రైతులు ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారు. నియోజకవర్గంలో ఉన్న ఐదు ఎత్తిపోతల పథకాల ద్వారా 18,740 ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉండగా, సగం ఆయకట్టుకు అందడమే గగనంగా మారుతోంది. ఏళ్ల తరబడి నిర్వహణకు నోచుకోకపోవడంతో పంపులు మూలపడి పోయాయి. ఐదు ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణకు రూ.31.01కోట్లను ప్రతిపాదనలు తయారుచేసి ఏడాది క్రితం ప్రభుత్వానికి నివేదించారు. కానీ నేటికీ నిధులు విడుదల కాలేదు. కుమారదేవం పథకానికి రూ.8.90 కోట్లు, వేగేశ్వరపురం లిఫ్టుకు రూ.5.80 కోట్లు, పైడిమెట్ట పథకానికి రూ.12.20 కోట్లు, చాగల్లు లిఫ్టుకు రూ.1.70 కోట్లు, బ్రాహ్మణగూడెం లిఫ్టుకు రూ.1.75 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు పంపారు. చాగల్లు మండలం దారవరంలో వరద సమస్య తీర్చడానికి రూ.66 లక్షలతో ప్రతిపాదనలు పంపినా నిధులు విడుదలకు నోచుకోలేదు. వైఎస్ఆర్ హయాంలోనే పైడిమెట్ట, బ్రాహ్మణగూడెం, చాగల్లు ఎత్తిపోతల పథకాలు నిర్మించారు. రూ.12.50 కోట్లతో 90 శాతం పనులు పూర్తి చేసుకున్నా ఆ తర్వాత ఎత్తిపోతల పథకం పూర్తిగా మూలన పడింది. 5వేల ఎకరాలకు సాగునీరు అందించే ఈ పథకాన్ని పాలకులు పట్టించుకోవడం లేదు. 2012 ప్రారంభమైన పనులు దశాబ్ద కాలంగా అసంపూర్తిగా మిగిలిపోయాయి. 2017లో రూ.6 కోట్లతో వేగేశ్వరపురం ఎత్తిపోతల పథకానికి ప్యానెల్ బోర్డులు, కొత్త మోటార్లు ఏర్పాటు చేశారు. మిగిలిన పనుల కోసం ప్రతిపాదనలు పంపారు. దశాబ్దాలుగా పనిచేస్తుండటంతో కొన్ని పంపులు పూర్తిగా అవసానదశకు చేరుకున్నాయి. ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణకు నిధులు మంజూరు చేయాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. మలకపల్లిలో పర్యటిస్తున్న సిఎం దృష్టికి ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణ అంశం తీసుకువెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు.

అన్నదాత సుఖీభవ అందేదెప్పుడు?

జిల్లా వ్యాప్తంగా 2,51,002 మంది రైతులు అన్నదాత సుఖీభవ పథకం కింద దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో వివిధ రకాల అంశాలతో కోతలు విధించగా ప్రస్తుతం 1,14,346 మాత్రమే అర్హులుగా తేల్చారు. వీరి జాబితాలు కూడా ఇంకా సిద్ధం కాలేదు. రైతు సేవా కేంద్రం,మండల వ్యవసాయ అధికారి, తహసీల్దార్ అర్హత పరిశీలన జరగాల్సి ఉంది. ఈ ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు. జిల్లాలో 2,581 మంది రైతులు ఇకెవైసి పూర్తి చేసుకోవాల్సి ఉంది. ఈ-క్రాప్, ఇకెవైసి అయితే తప్ప ఈ పథకం వర్తించదు. జూన్ నెలాఖరులోగా రైతు ఖాతాల్లో జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా నేటికీ కార్యరూపం దాల్చలేదు.

కౌలు కార్డుల జారీలో అలసత్వం

జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది 1.10 లక్షల మందికి కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో 20.95 శాతం అంటే 27,362 మందికి మాత్రమే అందజేశారు. కార్డులు పూర్తిస్థాయిలో జారీ కాకపోవడం చాలా మంది కౌలు రైతులు రుణాలకు దూరమయ్యారు. జిల్లా వ్యాప్తంగా రూ.10.53 కోట్లు మేర మాత్రమే రుణాలు పొందగలిగారు. కార్డుల జారీలో అలసత్వం కారణంగా కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో కౌలు రైతులకు సైతం రైతు భరోసా సాయం అందజేశారు. కూటమి సర్కారు అన్నదాత సుఖీభవ పథకానికి వీరిని పక్కన పెట్టడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

జిల్లాలో రూ.129 కోట్లు ధాన్యం బకాయిలు

జిల్లా వ్యాప్తంగా రైతులకు ప్రభుత్వం రూ.129 కోట్లు చెల్లించాల్సి ఉంది. జిల్లాలో రబీ సీజన్లో 58,586 హెక్టార్లలో వరి సాగు చేశారు. 5.11 లక్షలు మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చింది. దీనిలో ప్రభుత్వం 2.5 లక్షలు కొనుగోలు చేయాలని మొదట లక్ష్యాన్ని నిర్దేశించారు. రైతుల ఆందోళన నేపథ్యంలో 3,53,199 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. సుమారు లక్ష మెట్రిక్ టన్నులకు సంబంధించి నేటికీ సొమ్ములు చెల్లించలేదు. ధాన్యం సొమ్ముల కోసం పలు చోట్ల రైతులు ఇంకా ఆందోళనలు చేస్తూనే ఉన్నారు.

100 పడకల ఆసుపత్రుల ఏర్పాటు కలేనా?

కొవ్వూరు, నిడదవోలు సామాజిక ఆసుపత్రులను 100పడకలుగా మార్చాలని డిమాండ్ ప్రజల్లో బలంగా ఉంది. వైఎస్ఆర్ హయాంలో కొవ్వూరు ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చుతూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన మృతితో ఆ అంశం మరుగున పడింది. ఇక్కడ వంద పడకల ఆసుపత్రి కావాల్సిన సౌకర్యాలున్నాయి. అయినా గత వైసిపి ప్రభుత్వం దీనిపై దృష్టి సారించలేదు. అదే బాటలోనే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పయనిస్తుంది. నిడదవోలు సామాజిక ఆసుపత్రిని వందపడకల ఆసుపత్రిగా మారుస్తామని, దీని కోసం రూ.19 కోట్లు నిధులను సైతం మంజూరు చేస్తున్నట్లు గత సిఎం జగన్ ప్రకటించారు. ఈ మేరకు అప్పట్లో శంకుస్థాపనలు సైతం చేశారు. కొంతకాలం తర్వాత పనులు మరుగున పడ్డాయి. ప్రస్తుతం ఇక్కడ నుంచి మంత్రి కందుల దుర్గేష్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వంద పడకల ఆస్పత్రిగా మార్చాలని నిడదవోలు ప్రజలు కోరుకుంటున్నారు.

టిడ్కో ఇళ్లు అందించేదెప్పుడు?

కొవ్వూరు పట్టణంలో అసంపూర్తిగా ఉన్న టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు హామీ ఇచ్చారు. ఏడాది గడుస్తున్నప్పటికీ ఇంతవరకు పనులు పూర్తికాలేదు. కొవ్వూరులో 480 మంది, నిడదవోలులో 1,200 మంది లబ్ధిదారులకు టిడ్కో ఇల్లుకేటాయించారు. కాని నేటికీ అందించలేదు.

ఎఎంసి భవనాల నిర్మాణం ఎన్నటికో..?

కొవ్వూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి సొంత భవనాలు లేవు. ఏటా ప్రభుత్వానికి సుమారు రూ.5 కోట్ల ఆదాయం సమకూర్చి పెడుతున్నప్పటికీ ప్రభుత్వం భవనాల నిర్మాణంపైనే దృష్టి పెట్టట్లేదు.కపవరం గ్రామంలో సుమారు ఆరెకరాల విశాలమైన సొంత స్థలం ఉంది. గోదాంలు సైతం పూర్తిస్థాయిలో అందుబాటులో లేవు. ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎఎంసి చైర్మన్ నాదెండ్ల శ్రీరామ్, స్థానిక ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావులు మంత్రి అచ్చం నాయుడును కలిసి రూ.4:30 కోట్లతో ప్రతిపాదనలు అందజేశారు. సిఎం చంద్రబాబు నిడద ఎఎంసి ప్రాంగణంలోనే దిగనున్నారు, కనీసం ఈ ప్రాంగణాన్ని చూసైనా నిధులు మంజూరు చేస్తారని స్థానిక నాయకులు ఆశాభావంతో ఉన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న ఒఎన్‌జిసి కాంట్రాక్టు కూలీలు

ఒఎన్‌జిసి కాంట్రాక్టు డ్రైవర్ల శ్రమ దోపిడీ

తొలగించిన వారిని తక్షణమే చేర్చుకోవాలి
సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఒఎన్‌జిసిలో కాంట్రాక్టు డ్రైవర్ల శ్రమ దోపిడీ యథేచ్ఛగా జరుగుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్ అన్నారు. అక్రమంగా తొలగించిన డ్రైవర్లను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజమహేంద్రవరంలోని ఒఎన్‌జిసి కేజీ బేసిన్ మెయిన్ గేట్ ఎదుట కాంట్రాక్ట్ డ్రైవర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కాంట్రాక్టు కారు డ్రైవర్లు సోమవారం ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో టి.అరుణ్ పాల్గొని మాట్లాడారు. ఒఎన్‌జిసిలో కాంట్రాక్టర్ డ్రైవర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. లేకుంటే సమ్మెకు సైతం దిగుతారని హెచ్చరించారు. కార్లకు సంబంధించిన కాంట్రాక్టర్ ఒఎన్‌జిసి నిబంధనలకు లోబడే టెండర్ల ద్వారా కాంట్రాక్ట్ తీసుకున్నారని గుర్తు చేశారు. గడిచిన రెండున్నర సంవత్సరాలుగా అగ్రిమెంట్ ఉల్లంఘనకు పాల్పడ్డారని వివరించారు. కార్మికులకు కనీస వేతనాలు, ఒఎన్‌జిసి ఇచ్చే ఫెయిర్ వేజ్ అమలు చేయడం లేదన్నారు. ఇఎస్ఐ ఇన్సూరెన్స్ వంటివి సైతం కల్పించలేదన్నారు. ఒఎన్‌జిసి లాజిస్టిక్ అధికారుల సైతం దీన్ని గుర్తించినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయమన్నారు. కాంట్రాక్టర్ అక్రమాలను ప్రశ్నించిన డ్రైవర్లను అకారణంగా విధుల నుంచి తొలగించారన్నారు. తొలగించిన వారిని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని కార్మిక శాఖ లిఖితపూర్వకంగా తెలియజేసినా పట్టించుకోవట్లేదన్నారు. ఆయన ఆదేశాలను సైతం బుట్ట దాఖలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్, జిల్లా కార్యదర్శి బి.పూర్ణమరాజు, నాయకులు ఎస్ఎస్.మూర్తి, కెఎస్‌వి.రామచంద్రరావు, కార్మికులు అప్పారావు, కృష్ణ మోహన్, బాలరాజు, రెహ్మాన్, రాజ్ కిషోర్ పాల్గొన్నారు.

సిఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు : మంత్రి కందుల

ప్రజాశక్తి - కొవ్వూరు

తాళ్లపూడి మండలం మలకపల్లిలో సిఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేశామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఈ ఏర్పాట్లను కలెక్టర్ పి.ప్రశాంతితో కలిసి ఆయన సోమవారం పరిశీలించారు. ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేసే ప్రాంతాన్ని, రచ్చబండ ప్రాంతన్ని వారు సందర్శించారు. అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్.చినరాముడు, రాజమహేంద్రవరం ఆర్‌డిఒ ఆర్.కృష్ణనాయక్, కొవ్వూరు ఆర్‌డిఒ రాణి సుస్మిత, అదనపు ఎస్‌పిలు ఎం.మురళీకృష్ణ, సుబ్బరాజు, డిఎస్‌పి జి.దేవకుమార్ తదితర అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. తరువాత కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు, స్థానిక కూటమి నాయకులతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని మంత్రి దుర్గేష్ సూచించారు.

సమస్యలు పరిష్కరించాలని డిఆర్‌ఒకు వినతి

ప్రజాశక్తి-గోకవరం

సమస్యలను పరిష్కరించాలని ఎంపిపిలు కలెక్టరేట్‌లో డిఆర్‌ఒకు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సుంకర వీరబాబు, ఎంపిపి సుంకర శ్రీవల్లి, సీతానగరం ఎంపిపి జ్యోత్స్న, రాజనగరం ఎంపిపి వీర్రాజు, కోరుకొండ, పెరవలి ఎంపిపిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీలో జరుగుతున్న అవినీతిపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే న్యాయం విచారణ చేపట్టాలన్నారు. ఉపాధి హామీ చట్టం మేరకు పనులను పంచాయతీల ద్వారానే జరిపించాలన్నారు. ఉపాధి కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించాలన్నారు. సర్పంచులకు తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేయాలని, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఫైనాన్స్ కమిషన్ విడుదల చేసిన నిధులు రూ.1,150 కోట్లు స్థానిక సంస్థలకు వెంటనే జమ చేయాలన్నారు. ఈ బిల్లులు చెల్లింపులో రాజకీయ జోక్యాన్ని నివారించాలన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 73, 74 సవరణ మేరకు సర్పంచులకు ఉన్న అధికారాలను అమలు చేయాలని, 1,320 మంది పంచాయతీ సెక్రటరీలకు తక్షణమే పోస్టింగ్‌లు ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 9 నెలల జీతభత్యాలు విడుదల చేయాలన్నారు. సర్పంచ్, ఎంపిటిసి, జడ్‌పిటిసి, ఎంపిపిలకు గౌరవ వేతనాలు వెంటనే పెంచాలని, ప్రస్తుతం అమల్లో ఉన్న గౌరవ వేతనాలను సకాలంలో చెల్లించాలని కోరారు.. తక్షణమే ఈ సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

అందరిపైనా అంతర్జాతీయ పరిణామాల ప్రభావం

మాజీ ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

సదస్సులో మాట్లాడుతున్న కెఎస్.లక్ష్మణరావు

అంతర్జాతీయంగా జరిగే పరిణామాల ప్రభావం అందరిపైనా ఉంటుందని మాజీ ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు అన్నారు. రాజమహేంద్రి ఆలోచన వేదిక ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ భవన్‌లో 'పశ్చిమ ఆసియాలోయుద్ధం-భారత ప్రజలపై ప్రభావం' అనే అంశంపై సోమవారం సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆయన ముఖ్యవక్తగా పాల్గొని మాట్లాడారు. ఇజ్రాయిల్ గాజుపై చేస్తున్న దాడులను తక్షణమే ఆపాలన్నారు. ఈ మేరకు అంతర్జాతీయ సమాజం ఇజ్రాయిల్‌పై ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఆకలితో అలమటిస్తున్న అక్కడ ప్రజలకు తిండి నీళ్ల అందించడంతోపాటు, పాలస్తీనా రాజ్యం ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్రంలో బిజెపి పాలకులకు కనీస మానవత్వం లేదన్నారు. ఇజ్రాయిల్‌ను బలపరచడమే దీనికి ఉదాహరణ అన్నారు. భారత స్వాతంత్ర్యం అనంతరం అనుసరించిన అలీన విధానం ఫలితంగా పొందిన ప్రయోజనాలను గుర్తు చేశారు. వందేళ్ల క్రితం ప్రపంచ పటంలో ఇజ్రాయిల్ లేదన్నారు. యుద్ధం నేపథ్యంలో ప్రస్తుతం పాలస్తీనా కనుమరుగయ్యే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. మొదటి ప్రపంచ యుద్ధం కాలంలో స్పెయిన్, రెండో ప్రపంచ యుద్ధ కాలంలో బ్రిటన్, ఫ్రాన్స్ అగ్ర రాజ్యాలుగా ఉన్నాయని తెలిపారు. రెండో ప్రపంచ యుద్ధంలో ఆయుధాలు విక్రయం ద్వారా లాభపడిన అమెరికా ప్రపంచంపై ఆదిపత్యం చలాయిం చేందుకు సామ్రాజ్యవాద విధానాలను ముందుకు తెచ్చిందన్నారు. గత 100 ఏళ్లగా ప్రపంచ రాజకీయాలను చమురు నిక్షేపాలు శాసిస్తున్నాయన్నారు. పశ్చిమ ఆసియాలో ఆయిల్ నిక్షేపాలను సొంతం చేసుకోవాలనే లక్ష్యంతో అమెరికా వేస్తున్న ఎత్తుగడలను వివరించారు. 1980-90 మధ్య కాలంలో ఇరాన్- ఇరాక్ దేశాల మధ్య జరిగిన యుద్ధం కారణంగా ఆ ఇరుదేశాలకు ఆయుధాలు విక్రయించి అమెరికా లాభపడిందని గుర్తు చేశారు. అమెరికా ఆర్థిక వ్యవస్థను అక్కడి బహుళ జాతి కంపెనీలు నడిపిస్తాయని, లాభార్జనే ధ్యేయంగా అవి పనిచేస్తాయన్నారు. దీని కోసం ఎంతటికైనా తెగిస్తాయన్నారు. ఇరాక్‌లో సద్దాం హుస్సేన్, లిబియాలో గడాఫీ, గతంలో ఆఫ్ఘనిస్తాన్, ప్రస్తుతం పాలస్తీనాపై జరుగుతున్న పరిణామాలను ఆయన వివరించారు. అంతర్జాతీయ పరిణామాల ప్రభావం ప్రతి కుటుంబం పైనా ఉంటుందని తెలిపారు. డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షునిగా ఎన్నికైన తర్వాత జరుగుతున్న పరిణామాలను, విద్యార్థులు, ఉద్యోగుల్లో నెలకొన్న ఆందోళనలు వివరించారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రి ఆలోచన వేదిక నాయకులు పిఎస్ఎన్.రాజు, అరుణకుమారి, వివిధ ప్రజాసంఘాల నాయకులు సత్తిరాజు, షరీఫ్, జయకర్, రాణదీప్‌సింగ్, తులసి, అరుణ్, పవన్, జెరాంబాబు, సుందర్‌బాబు, వి.రాంబాబు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం : ఆదినారాయణ

ప్రజాశక్తి - నిడదవోలు

నిడదవోలు పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అధ్యక్షత వహించారు. సమావేశంలో కాంట్రాక్ట్ కమిటీ, ప్యానల్ కమిటీ పదవీకాలం ముగియడంతో కౌన్సిల్ సభ్యుల ఆమోదంతో నూతన కమిటీలను ఎన్నుకున్నారు. సమావేశంలో వైస్ చైర్మన్లు షేక్ వజీరుద్దీన్, ఎలగడ బాలరాజు, కౌన్సిలర్లు ముకుంద, దాకే అనిల్ తదితరులు మాట్లాడారు. పారిశుధ్యం, తాగునీటి సమస్య, డ్రెయినేజీ వ్యవస్థ, వీధి దీపాలు, రహదారులు, విద్యుత్ కోత వంటి సమస్యలపై మాట్లాడారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనిపై చైర్మన్ స్పందించారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. వివిధ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పట్టణంలో 220 సిసి కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. దీని వల్ల నేరాలను చాలా వరకూ అరికట్టే వీలుంటుందన్నారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన నలుగురు పారిశుధ్య కార్మికులను సన్మానించారు. పిఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణవేణి, కౌన్సిల్ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులను సత్కరిస్తున్న చైర్మన్ తదితరులు

సిఎం పర్యటనను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - తాళ్లపూడి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొట్టమొదటిసారిగా తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం మలకపల్లిలో మంగళవారం పర్యటించనున్నారని, ఆయన పర్యటనను జయప్రదం చేయాలని కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. సిఎం పర్యటన నేపథ్యంలో సోమవారం మలకపల్లిలో కూటమి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలికి గౌరవంగా పంపాలని నిర్దేశం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఏమైనా సమస్యలుంటే ఎవరికి వారు మాట్లాడకుండా ముందుగా చర్చించుకునే సిఎం దృష్టికి తీసుకువెళ్లదామన్నారు. కార్యకర్తల సమావేశానికి సమాచారం అందుకున్న వారు మాత్రమే గుర్తింపు కార్డుతో హాజరుకావాలని సూచించారు. సమావేశానికి హాజరైన పెద్దేవం గ్రామానికి చెందిన గంగాధరం అనే రైతు మాట్లాడుతూ ధాన్యం డబ్బులు ఇంకా రైతులకు జమ కావడం లేదని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు.

సత్యనారాయణ దంపతులకు ఘన సన్మానం

ప్రజాశక్తి-గోకవరం

ఎంపిడిఒ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్‌గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన అల్లంరాజు సత్యనారాయణ దంపతులకు ఎంపిడిఒ ఎం.గోవింద్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపిపి సుంకర శ్రీవల్లి, వైసిపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సుంకర వీరబాబు హాజరయ్యారు. పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ సత్యనారాయణ తన విధులను ఎంతో సక్రమంగా నిర్వర్తించేవారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, సచివాలయం సిబ్బంది, ఎంపిడిఒ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మానవత మండల కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - ఉంగ్రాజవరం

మానవత ఉండ్రాజవరం శాఖ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం పాలంగిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అధ్యక్ష, ఉపాధ్యక్ష, కోశాధికారులుగా ఉప్పలపాటి శ్రీనివాస్, ఐ.విజయరాజు, మట్టపర్తి భువనకుమార్ ఎంపికయ్యారు. వీరితో పాటు సహాయ కార్యదర్శి, కోశాధికారి, డైరెక్టర్స్ బోర్డు, అడ్వయిజరీ బోర్డ్, తదితర నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. జిల్లా ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ సాగిరాజు జానకి రామరాజు ఆధ్వర్యంలో ఈ ప్రమాణస్వీకారం జరిగింది. విశిష్ట అతిథులుగా గమిని రాంబాబు, కె.రాధాపుష్పవతి, బోయపాటి రామలక్ష్మి, కటారి సిద్ధార్థరాజు, ఫణితిని పార్వతి, కోడూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ 'నిజం'



పని గంటల పెంపు తగదు

ప్రజాశక్తి-నల్లజర్ల

రాష్ట్ర కేబినెట్ ఆమోదించిన పది గంటల పని విధానాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర్‌బాబు డిమాండ్ చేశారు. సోమవారం మండల కమిటీ సమావేశం దూబచర్ల గ్రామంలో ఆ సంఘం కార్యాలయంలో జిల్లా నాయకులు కొక్కిరిపాటి వెంకట్రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సుందర్‌బాబు పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాయడం సిగ్గు చేటన్నారు. రాష్ట్రంలో సంపదను పెట్టుబడిదారులు సృష్టిస్తున్నప్పుడు కార్మికుల పని గంటలను పెంచాల్సిన అవసరం ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. పగటిపూటే భద్రతలేని శ్రామిక మహిళలకు రాత్రిపూట పని ప్రదేశంలో ఎవరు భద్రత కల్పిస్తారన్నారు. రోజుకి 8 గంటలకు మించి పనిచేయడం వల్ల కార్మికుల మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని శాస్త్రీయ పరిశోధనలో వెల్లడైందన్నారు. పనిగంటలు పెంచడమంటే కార్మికుల్ని సమిష్టి జీవన విధానానికి దూరం చేసి కుటుంబాలను విచ్ఛిన్నం చేయడమేనన్నారు. ఇప్పటికే చంద్రబాబుకు ప్రపంచ బ్యాంక్ ముద్దుబిడ్డ అనే పేరు ఉందని అందులో భాగంగానే కార్మికవర్గంపై చంద్రబాబు యుద్ధం చేస్తున్నారన్నారు. పెంచిన పని గంటలను విధానాన్ని తక్షణమే ఉపసంహారించికోవాలని, లేకుంటే కార్మికుల ఆగ్రహానికి గురికావల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

సిఐటియు జిల్లా నాయకుడు కొక్కిరిపాటి వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం కనీసవేతనాలను సవరించి నేటికీ 14 ఏళ్లు కావొస్తుందన్నారు. ఈ కాలంలో అన్ని రకాల ధరలను పెంచిన ప్రభుత్వం కార్మికుల వేతనాలు పెంచకపోతే ఎలా బతుకుతారని ప్రశ్నించారు. 8 గంటలకు మించి పనిచేస్తున్నా ఓటిని అమలు చేయట్లేదన్నారు. ప్రతి కార్మికుడికీ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. కార్మికుల సమస్యలై ఈ నెల 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో ప్రతిఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బొంగు వీరభద్రం, నాయకులు పెనుమాక వెంకట్రావు, విమలబాయ్, ఇ.ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కడియం సిహెచ్‌సిలో మెరుగైన వైద్యసేవలు

ఆసుపత్రి సూపరింటెండెంట్ రత్నమాధురి

ప్రజాశక్తి-కడియం

కడియం సిహెచ్‌సిలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, రోగులకు సేవలు అందించడానికి వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటున్నారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.రత్నమాధురి తెలిపారు. ఇటీవల కాలంలో గుండె సంబంధిత సమస్యలతో ప్రజలు బాధపడుతున్నారన్నారు. గుండెపోటు మరణాలకు కూడా ఎక్కువగా సంభవిస్తున్నాయన్నారు. గుండె పోటుకు గురైన వ్యక్తలను సకాలంలో ఆసుపత్రికి తీసుకొస్తే రూ.40 వేల విలువ చేసే ఇంజక్షన్ ఇచ్చి ప్రాణాలు కాపాడడానికి కృషి చేస్తున్నామన్నారు. ఆసుపత్రిలో నైపుణ్యత కలిగిన వైద్యుల పర్యవేక్షణ నిరంతరం కొనసాగుతుందన్నారు. జనరల్ మెడిసిన్., గుండె, ఊపిరితిత్తుల వ్యాధి, క్షయ, కిడ్నీలకు సంబంధించిన వ్యాధులతో పాటు డెంగీ, మలేరియా, టైఫాయిడ్, విష జ్వరాలు తదితర వ్యాధులకు వ్యాధి నిర్ధారణ చేసి వైద్యం అందిస్తున్నామని తెలిపారు. అలాగే ఆసుపత్రిలో జనరల్ సర్జరీ, ఎనస్థీషియా, గైనకాలజిస్ట్, పిల్లల వ్యాధి నిపుణులు, దంత వైద్య నిపుణులు తోబాటు జనరల్ వైద్యులు ఉన్నారని తెలిపారు. ప్రావీణ్యత కలిగిన నర్సింగ్ సిబ్బంది, ఫార్మసీ ఆఫీసర్స్, ల్యాబ్ టెక్నీషియన్స్, రేడియోగ్రాఫర్, మినిస్ట్రియల్ సిబ్బంది, సపోర్టింగ్ సిబ్బంది, సెక్యూరిటీ, శానిటేషన్ సిబ్బంది నిరంతరం వారి విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్లను మించి పనిచేస్తున్నారని, ఇందుకు సహకరిస్తున్న ప్రభుత్వానికి, హెచ్‌డిఎస్ చైర్మన్ గోరంట్ల బుచ్చయ్యచౌదరి, సభ్యులకు డాక్టర్స్ డే సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నామని చెప్పారు.

విజయలక్ష్మి సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి- కడియం

39 ఏళ్లపాటు ఉపాధ్యాయురాలిగా సుదీర్ఘ కాలం సేవలందించి ఎంతోమందిని ప్రయోజకులుగా తీర్చిదిద్దిన విజయలక్ష్మి ఉపాధ్యాయులందరికీ ఆదర్శనీయమని కడియం ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్ అన్నారు. మండలంలోని కడియపులంక పంచాయతీ వెంకాయమ్మ పేట ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన పి.విజయలక్ష్మి అభినందన సత్కార సభ సోమవారం కడియం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఎంపిపి ప్రసాద్, ఎంపిడిఒ రమేష్, ఎంఇఒలు మణికుమార్, నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె సేవలను పలువురు కొనియాడారు. అనంతరం విజయలక్ష్మి, గోపాలకృష్ణ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాటంశెట్టి రాంజీ, వైస్ ఎంపిపి పంతం గణపతి, యుటిఎఫ్ నాయకులు సాకా అనిత, కె.రమేష్, చిలుకూరి శ్రీనివాసరావు, బి.అబ్బాయి, వేదుల శాస్త్రి పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్

ప్రజాశక్తి-గోకవరం

పేదల ఆకలి తీర్చడమే అన్న క్యాంటీన్ లక్ష్యమని టిడిపి మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి కన్నబాబు అన్నారు. సోమవారం జగ్గంపేటలో ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ పర్యవేక్షణలో ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ అడపా భరత్‌కుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్‌విఎస్ అప్పలరాజు, టిడిపి జగ్గంపేట మండల అధ్యక్షులు మారిశెట్టి భద్రం, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘ డైరెక్టర్ కొత్త కొండబాబు, నియోజవర్గ సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

బీచ్‌లో కెమెరాల చోరీ

ప్రజాశక్తి- సఖినేటిపల్లి

మండలంలోని అంతర్వేది బీచ్‌లో మెరైన్ పోలీసుల ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు చోరీకి గురయ్యాయి. సముద్రతీరంలో నిఘాను పటిష్టం చేసేందుకు అంతర్వేది మెరైన్ పోలీసులు 8 సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. గస్తీ కొరకు రెండు టవర్లు ఏర్పాటు చేసి, ఎల్ఇడి సోలార్ లైట్లు సైతం ఏర్పాటు చేశారు. గత నెల రోజులుగా ఒక్కో సిసి కెమెరా మాయం అవుతున్నట్లు గుర్తించినప్పటికీ మెరైన్ పోలీసులు నిర్లక్ష్యం వహించారు. దీంతో దొంగలు చేతి వాటం ప్రదర్శించి 7 కెమెరాలు, సోలార్ లైట్లు దొంగిలించుకుపోయారు. దీనిపై మెరైన్ సిఐ నవీన్ నరసింహామూర్తి ఫిర్యాదుతో సఖినేటిపల్లి ఎస్ఐ దుర్గాశ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

20 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సోమవారం నిర్వహించిన దాడుల్లో 20 లీటర్ల సారాతో ఒకరిని అరెస్టు చేసినట్టు ఎక్సైజ్ సిఐ అర్జునరావు తెలిపారు. ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవోదయ కార్యక్రమాలలో భాగంగా మండల పరిధిలో 12 గ్రామాలను సారాయి రహిత గ్రామాలుగా గుర్తించారన్నారు.

మరిడమ్మ సంబరంలో ఘర్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం

మరిడమ్మ అమ్మవారి జాతరలో ఆదివారం రాత్రి సంబరంలో కొట్టుకున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్టు డిఎస్‌పి శ్రీహరి రాజు తెలిపారు. ఒక బాలుడు సంబరాన్ని చూసేందుకు వెళ్లాడన్నారు. అక్కడ దుర్గారావు అనే వ్యక్తి కాలికి తన కాలు తగిలిందన్నారు. దీంతో ఇద్దరి మధ్య ఘర్షణకు దారితీసిందన్నారు. ఈ ఘర్షణలో ఇద్దరూ గాయపడినట్టు తెలిపారు. వారిద్దరినీ అరెస్టు చేసినట్టు తెలిపారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండలంలోని పెద్దేవంలో ముదునూరి వెంకటేష్ (24) విద్యుదాఘాతంతో మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు. పొలంలో 11 కెవి వైర్లు తగిలి వెంకటేష్ మరణించినట్టు బంధువులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేసినప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు వస్తేనే గాని మృతదేహాన్ని కదిపేది లేదంటూ బంధువులు భీష్మించారు. వెంకటేష్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లైన్‌మేన్‌కు హెల్పర్‌గా పనిచేస్తున్నాడు.

సూపర్ సిక్స్ పథకాల ఘనత కూటమి ప్రభుత్వానిదే..

మంత్రి కందుల దుర్గేష్

ప్రజాశక్తి - తాళ్లపూడి

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కందుల దుర్గేష్

దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఏడాదిలోనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మండలంలోని మలకపల్లిలో సిఎం పర్యటన సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం పర్యటన విజయవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. గత ప్రభుత్వం రైతులకు బకాయి పడ్డ సొమ్మును కూటమి ప్రభుత్వం చెల్లించిందన్నారు. ధాన్యం నగదు పడని రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని, త్వరలోనే జమవుతాయన్నారు.

కొవ్వూరుకు నిధులు కేటాయించండి : ఎంఎల్ఎ

గోదావరి పుష్కరాలన దృష్టిలో పెట్టుకుని కొవ్వూరుకు కూడా నిధులు కేటాయించాలని ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు మంత్రి దుర్గేష్‌ను కోరారు. హేవలాక్ బ్రిడ్జిని రాజమహేంద్రవరం వైపునే కాకుండా కొవ్వూరు వైపు కూడా అభివృద్ధి చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంఠమణి రామకృష్ణ, కొవ్వూరు మున్సిపల్ మాజీ చైర్మన్ సూరపనేని చిన్ని, మూడు మండలాలకు చెందిన కూటమి నాయకులు పాల్గొన్నారు.

క్వాంటం వ్యాలీ వర్క్‌షాప్‌లో నన్నయ బృందం

ప్రజాశక్తి - రాజానగరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విజయవాడలో నిర్వహించిన క్వాంటం వ్యాలీ జాతీయ వర్క్‌షాప్‌లో ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం విసి ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ విశ్వ విద్యాలయం ఆచార్యులు, పరిశోధకులతో హాజరయ్యారు. ఈ వివరాలను విసి తెలియజేశారు. వర్క్‌షాప్‌లో స్టార్టప్ కంపెనీల ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. ఈ ఎగ్జిబిషన్‌ను సిఎం చంద్రబాబు ప్రారంభించారన్నారు. జనవరి నుంచి అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారన్నారు. ఇటువంటి నేషనల్ వర్క్ షాప్‌లో పాల్గొనడం ద్వారా సాంకేతిక పరమైన అప్‌డేట్స్ అందుతాయన్నారు. ఇవి నూతన ఆవిష్కరణలకు మార్గాలవుతా యన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తరపున యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఆచార్యులు పరిశోధకులు హాజరై ఎన్నో కొత్త విషయాలను తెలుసుకున్నారని చెప్పారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో త్వరలో క్వాంటం టెక్నాలజీపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.సురేష్‌వర్మ, వై.శ్రీనివాసరావు, డాక్టర్ ఎల్.సుజాత, డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి, డాక్టర్ ఎం.ఎం.శిరీష, జి.శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం బకాయిలు చెల్లించండి

ప్రజాశక్తి - చాగల్లు

తమకు ధాన్యం బకాయి సొమ్ములు చెల్లించాలని కౌలు రైతులు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నారు. రబీ సీజన్లో ధాన్యం బకాయిలు రాక ఇబ్బంది పడుతున్నారని ఎపి రౌతు సంఘం జిల్లా కన్వీనర్ గారపాటి వెంకట సుబ్బారావు తెలిపారు. మిల్లులకు ధాన్యం తోలి సుమారు 60 రోజులైనా ధాన్యం సొమ్ము నేటికీ అందలేదన్నారు. రబీ సీజన్ మొదలు కావడంతో పెట్టుబడి ఖర్చులు లేక రైతులు, కౌలు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారనానరు. జిల్లాలో 6,684 మంది రైతులకు ఇంకా డబ్బులు అందాల్సి ఉందన్నారు. బకాయిల కోసం రైతులు కాళ్లరిగేలా ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ముఖ్యమంత్రి దీనిపై దృష్టి పెట్టి బకాయిలు వెంటనే అందించాలని కోరారు. అలాగే ముందుగానే గిట్టుబాటు ధర ప్రకటించాలని. రైతులకు సబ్సిడీపై ఎరువులు అందించాలని, బ్యాంకుల్లో రుణాలు ఇప్పించాలని ముఖ్యమంత్రిని కోరారు.

ప్రతి అర్జీ ప్రధానమైనదే : డిసి వెంకటరమణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

అర్జీలను స్వీకరిస్తున్న డిప్యూటీ కమిషనర్ వెంకటరమణ

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతి అర్జీ ప్రధానమైనదేనని, వాటిని తక్షణం పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో పిజిఆర్ఎస్‌ను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మొత్తం 19 అర్జీలు వచ్చాయని తెలిపారు. వీటిలో ఇంజినీరింగ్ శాఖకు సంబంధించి 6, రెవెన్యూ శాఖకు సంబంధించి 4, టౌన్ ప్లానింగ్ శాఖకు సంబంధించి 5, పబ్లిక్ హెల్త్‌కు సంబంధించి ఒకటి, టిడ్కోకి సంబంధించి రెండు, మెప్మాకి సంబంధించి ఒకటి ఉన్నాయని తెలిపారు. నిర్ణీత గడువులోగా అర్జీదారుల సమస్యలను నాణ్యతతో పరిష్కరించాలన్నారు. సోమవారం వచ్చిన అర్జీలు శనివారం నాటికల్లా క్లోజ్ అయ్యేలా ఆయా విభాగాల హెచ్ఒడిలు చొరవ చూపాలన్నారు. కొన్ని సందర్భాలలో ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో సమస్యలపై పరిశీలన చేయాల్సి ఉంటుందని.. కనుక వినతులపై అర్జీదారునికి కచ్చితంగా సరైన సమాధానం అందాలని సూచించారు. ప్రతి అర్జీని ఆన్ లైన్‌లో నమోదు చేసి.. ఎన్ని రోజుల్లో పరిష్కరించేది రసీదు ఇస్తున్నట్లు డిప్యూటీ కమిషనర్ తెలిపారు. అనంతరం పెండింగ్ గ్రీవెన్స్‌పై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ ఎంసిహెచ్.కోటేశ్వరరావు, మేనేజర్ ఎమ్‌డి అబ్దుల్‌మాలిక్, ఎంహెచ్ఒ వినూత్న, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
తోటి డాక్టర్లకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు అందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
భాస్కరరాజు హాస్పటల్
Women and Child Care
ప్రకాష్‌నగర్, రాజమండ్రి, ఫోన్: 0883-2467423
డా॥ దాట్ల సతీష్
M.D (Paediatrics), D.M (Neonatology)
డా॥ దాట్ల దివ్య
M.S (OBGY), FMAS, DMAS, Obestetrics & Gynaecologist, Laparoscopic Surgeon

సిఎం పింఛన్లు అందించే ప్రాంతంలో హడావుడిగా చేస్తున్న పనులు

మలకపల్లిలో ఆగమేఘాలపై పనులు

ప్రజాశక్తి-తాళ్లపూడి

మలకపల్లి వైపు కన్నెత్తి చూడని అధికారులు.. నేడు ఆఘమేఘాలపై పనులను కానిచ్చేస్తున్నారు. సిఎం చంద్రబాబు పర్యటన పుణ్యమా అని గ్రామంలో అభివృద్ధి పనులను వేగంగా చేసేశారు. రాజు తలుచుకుంటే నిధులకు లోటు లేదు అనే విధంగా ముఖ్యమంత్రి పర్యటన కారణంగా మలకపల్లి గ్రామంలో సోమవారం ఆగమేఘాలపై అభివృద్ధి పనులు చేపట్టారు. శుభ్రత పేరుతో పారిశుద్ధ్య కార్మికులను అధిక సంఖ్యలో మలకపల్లి గ్రామానికి తరలించారు. ముఖ్యమంత్రి సభా వేదిక సమీపంలో, ఆ వీధిలో విద్యుత్ స్తంభాలు సైతం ఆగమేఘాల మీద ఏర్పాటు చేశారు. నీరు పోయేందుకు తూరలు కూడా ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా చర్మకార వత్తులకు పింఛన్లను సిఎం అందించనున్నారు. దీంతో సిఎం పర్యటించే వీధిని సర్వాంగ సుందరంగా తయారు చేశారు. ఈ వీధి చెంతనే గల మరో వీధి దుర్గంధ భరితంగా ఉన్నా అధికారులు అటుగా చూసిన దాఖలాలు లేవు. ముఖ్యమంత్రి పర్యటన పుణ్యమా అని రోడ్లపై గోతులను సైతం పూడ్చేశారు.

అనిల్‌కు కూటమి నాయకులు పరామర్శ

ప్రజాశక్తి -దేవరపల్లి

పితృ వియోగంతో బాధపడుతున్న టిడిపి మండల అధ్యక్షులు ఆండ్రు అనిల్‌ను కూటమి నాయకులు సోమవారం పరామర్శించారు. అనిల్ తండ్రి వెంకటేశ్వరరావు ఇటీవల అకాల మరణం పొందారు. విషయం తెలుసుకున్న నాయకుల గౌరీపట్నంలోని ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు అనిల్ తండ్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబానికి సానుభూతిని ప్రకటించారు. పరామర్శించిన వారిలో కూటమి నాయకులు చినబాబు, టి.గాంధీ, కాట్రగడ్డ గాంధీ, మాదరపు వెంకటేశ్వరరావు, దాసరి శేషు, బళ్ల రాము, బాలం బాబి, జి.పోసి, అనిశెట్టి శ్రీనివాస్, మధు తదితరులున్నారు.

ఆశా వర్కర్ పోస్టుకు దరఖాస్తుల స్వీకరణ

పెరవలి : పెరవలి పిహెచ్‌సి పరిధిలో ఖండవల్లి గ్రామం దుర్గానగర్ సచివాలయంలో ఆశావర్కర్ పోస్టుకు జిల్లా వైద్య అధికారి ఆదేశాల మేరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని మండల వైద్యాధికారి రాజీనాల ప్రసాద్ తెలిపారు. అభ్యర్థి 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. 25 నుంచి 45 ఏళ్ల వయస్సు కలిగిన వారు అర్హులన్నారు. జులై 5వ తేదీ సాయంత్రం 4 గంల్లోగా దరఖాస్తులను అందించాలని తెలిపారు.

పురపాలక సంఘ కార్యాలయం, నిడదవోలు

ఆర్.ఓ.సి. నెం. 07/2025/ఈ1 తేది.30-06-2025

ఇ-ప్రొక్యూరుమెంట్ టెండరు నోటీసు

నిడదవోలు పురపాలక సంఘ పరిధిలో మున్సిపల్ సాధారణ నిధులు మరియు 15వ ఆర్థిక సంఘం నిధులు కలిపి రూ. 75.75 లక్షల అంచనాల విలువ గల 7 పనులు చేయుటకు 14 రోజుల కాలపరిమితి కలిగిన టెండరును మరియు మున్సిపల్ సాధారణ నిధులు రూ. 9.50 లక్షల అంచనాల విలువ గల 1 పని చేయుటకు 7 రోజుల కాల పరిమితి కలిగిన షార్ట్ టెండరును ఇ-ప్రొక్యూరుమెంట్ ప్లాట్ ఫామ్ ద్వారా ప్రకటించబడినది. వివరములకు http://tender.e-procurement.gov.in దర్శించండి.

1) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ మొదలు	:	తేది.30-06-2025 సాయంత్రం గం॥ 05.00ల నుండి
2) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ ముగింపు	:	తేది.15-07-2025 ఉదయం గం॥ 10.30ల వరకు
3) టెండర్లు దాఖలు చేయుటకు ముగింపు	:	తేది.15-07-2025 ఉదయం గం॥ 11.00ల వరకు
4) టెండర్లు తెరచుట	:	తేది.15-07-2025 ఉదయం గం॥ 11.30ల నుండి

పై తెలిపిన పనులలో షార్ట్ టెండరు

1) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ మొదలు	:	తేది.30-06-2025 సాయంత్రం గం॥ 05.00ల నుండి
2) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ ముగింపు	:	తేది.07-07-2025 ఉదయం గం॥ 10.30ల వరకు
3) టెండర్లు దాఖలు చేయుటకు ముగింపు	:	తేది.07-07-2025 ఉదయం గం॥ 11.00ల వరకు
4) టెండర్లు తెరచుట	:	తేది.07-07-2025 ఉదయం గం॥ 11.30ల నుండి

సం/- టి.ఎల్.పి.ఎస్.ఎస్.కృష్ణవేణి
కమిషనర్
నిడదవోలు పురపాలక సంఘము

ఇఇ శ్రీధర్‌వర్మ మృతికి సంతాపం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విద్యుత్తు శాఖ రాజమహేంద్రవరం రూరల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ దాట్ల శ్రీధర్‌వర్మ(60) మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. పరిస్థితి విషమించడంతో శనివారం రాత్రి మృతి చెందారు. శ్రీధర్ వర్మకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. 1994లో అసిస్టెంట్ ఇంజినీర్‌గా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించిన శ్రీధర్‌వర్మ ప్రస్తుతం రాజమహేంద్రవరం రూరల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం విద్యుత్ ఉద్యోగుల ఒసి సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. ఆయన మృతి విషయం తెలిసిన వెంటనే ఎస్ఇలు కె.తిలక్‌కుమార్, రాజబాబు, శ్యాంబాబు, ఇఇ నక్కపల్లి శామ్యూల్, విశ్రాంత ఎస్ఇలు చింతా సత్యనారాయణరెడ్డి, ఒసి ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీనివాసరావు, ఉద్యోగులు, సిబ్బంది శ్రీధర్‌వర్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం వ్యక్తం చేశారు.

కడియపులంక సర్పంచ్ ఎన్నికకు ఓటరు జాబితా ప్రకటన

ప్రజాశక్తి-కడియం

కడియపులంక గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికకు సంబంధించి సోమవారం ఓటరు జాబితాను అధికారులు ప్రకటించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎంపిడిఒ కె.రమేష్ కడియపులంక గ్రామ పంచాయతీ కార్యాలయం, సచివాలయాల వద్ద ఈ జాబితాలను ప్రదర్శించారు. సర్పంచ్ మార్గాని అమ్మాణి మరణంతో ఈ ఎన్నిక అనివార్యమైంది. అప్పటి ఉప సర్పంచ్ పాటంశెట్టి రాంజీ, సుమారు 26 నెలలు నుంచి ఇన్‌ఛార్జి సర్పంచ్‌గా కొనసాగుతున్నారు. దీంతో ఎన్నికల కమిషన్ ఉప ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేసింది. 9 నెలల మాత్రమే కాలపరిమితి ఉన్నందున ఎన్నికలు జరుగుతాయా, లేదా అనేది ఇంకా ప్రశ్నార్థకంగానే ఉంది.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

చాగల్లు : మండలంలోని చిక్కాల పాలెంలో సోమవారం 85వ నెంబర్ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ పిల్లలకు గ్రాడ్యుయేషన్ డేను, మూడేళ్ల పూర్తయిన చిన్నారులకు సామూహిక అక్షర అభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించామని ప్రాజెక్ట్ అధికారి నాగలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రీస్కూల్ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొయ్యమణి, జిల్లా కో-ఆర్డినేటర్ శ్రీకృష్ణ సూపర్‌వైజర్ పద్మావతి అంగన్‌వాడీ వర్కర్ వి.గంగారత్నం తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పౌష్టికాహారంపై ఏర్పాటు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది.

4న విపిబి శాస్త్రి ట్రస్టు భూముల కౌలు వేలం

ప్రజాశక్తి-గోకవరం

గోకవరంలో శ్రీ విపిబి.శాస్త్రి ట్రస్టు వారు జిల్లా వైద్య ఆసుపత్రి వారికి దానం చేసిన సర్వే నెంబరు 10/1 లో 2.57 ఎకరాలు, సర్వే నెంబరు 245లో 0.7150 ఎకరాలు, సర్వే నెంబరు 245లో 2.7450 ఎకరాలు, 236లో 3.9750 ఎకరాలు మొత్తం10.005 ఎకరాల్లో పంటల సాగుకోసం కౌలుకు వేలాన్ని ఈ నెల 4న నిర్వహించనున్నట్లు తహశీల్దార్ రామకృష్ణ తెలిపారు. ఆరోజు ఉదయం 10 గంటలకు తహశీల్దార్ కార్యాలయంలో వేలం ఉంటుందన్నారు. వేలంలో పాల్గొనే వారు రూ.1000 ధరావతు చెల్లించాల్సి ఉంటుందన్నారు. పంచాయతీ, తహశీల్దార్, ఎంపిడిఒ, పోలీస్‌స్టేషన్, ఎఒ, సొసైటీ కార్యాలయాల్లో ఉంచామన్నారు.

PUBLIC NOTICE

(Rectification of Name and Parent's Name in ICSE Class X Records - 2025)

This Notice is issued on behalf of **Ms. Suvidha Kassey,** daughter of **Sri Suresh Babu Kassey and Smt. Lalitha Kumari Nimmagadla,** who appeared for the **Indian Certificate of Secondary Education (ICSE) - Class X Examination - 2025, from St.Joseph's Convent School, Kakinada (Centre No: 1255186), Under Unique ID: 8538878 And Index No: 1255186/015.**

It has come to attention that the **Pass Certificate cum Statement of Marks,** issued under **Certificate No. TY 40009452)** Contains the following **Incorrect Entries:**
1. **Candidate's Name: "KASSEY SUVIDHA"**
2. **Father's Name: "KASSEY SURESH BABU"**

The accurate and lawful details, as supported by the candidate's **Birth Certificate and Civil ID,** are:
1. **Candidate's Name: "SUVIDHA KASSEY"**
2. **Father's Name: "SURESH BABU KASSEY"**

This public notice serves to inform all concerned individuals and authorities that the aforementioned errors are requested to be rectified in the official academic records.

The candidate and her parents, through this notice, **fully indemnify and release the Council for the Indian School Certificate Examinations (CISCE), New Delhi,** and St. Joseph's Convent School, Kakinada, including their staff and representatives, from any liability or claim arising from these corrections.

Any objections to the proposed amendments must be made **in writing to the undersigned within seven (7) days** from the date of this publication of this notice. If no ojbections are received within the said period, the corrections will be processed accordingly, and no further claims will be entertained.

KARRA VENU, ADVOCATE
Kakinada. Dt:30-6-2025 #6-3-30, Dantuvari Street, Kakinada. Cell: 9849548272

CHANGE OF NAME

I, **SEEMAKURTHY KRISHNA,** S/o. Seemakurthy Suryanarayana, D.No. 68-12-08, Pyda vari Street, L.B.Nagar, 5 Building Center, Kakinada, Kakinada District, A.P., Pin: 533003, I have changed my name from **SEEMAKURTY KRISHNA** (Old Name) to **SEEMAKURTHY KRISHNA**(New Name). Hence forth Iam being called **SEEMAKURTHY KRISHNA,** S/o. Seemakurthy Suryanarayana, for all purpose.

IN THE COURT OF THE V ADDITIONAL JUDICIAL FIRST CLASS MAGISTRATE COURT KAKINADA
O.S. No. 24/2025

Between :
BANK OF BARODA,
Jawahar Street Branch, Kakinada, Represented by its Authorized Signatory **Vijay Hemanth Saladi** ...Plaintiff
and
1) **M/s. Arunodaya Mahila Shakthi Sangam,** Rep. by its President Vangala Koteswari
2) **M/s.Arunodaya Mahila Shakthi Sangam,** Rep. by its Secretary Boddu Padma
3) **Mohammad Nazaneen Begum**
4) **Pujari Lakshmi**
5) **Mohammad Rahila Sultana**
6) **Molli Triveni**
7) **Dwarapudi Lakshmi**
8) **Chappidi Lakshmi**
9) **Doddi Durga**
10) **Bandham Sree Kanya** ..Defendants

పై నంబర్ కేసు O.S.No. 24 of 2025 లో కోర్టు వారి ఆర్డర్ ప్రకారము ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపినప్పటికీ మీరు అనగా 1 to 10 ప్రతివాదులు అందుకోని యెడల కోర్టు వారి ఆర్డర్ ప్రకారము మీకు ఈ పేపర్ ద్వారా పై కేసులో ది.30-07-2025 తేదీన వాయిదా ఉన్నదని తెలియపరచడమైనది. కావున **ది.30-07-2025 న, 10.30 నిమిషములకు** మీరు అనగా 1 to 10 ప్రతివాదులు స్వయంగా గాని లేదా మీ ప్లీడర్ గారి ద్వారా గాని కోర్టులో హాజరై ఆక్షేపనలు ఉన్న యెడల తెలియపరచుకోవలెను. లేనియెడల మీ అనగా 1 to 10 ప్రతివాదుల పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

వక్కలంక సత్యనారాయణమూర్తి
P(V). వాణిశ్రీ, M(T).రాజశ్రీ, T.S. రత్నాకర్, అడ్వకేట్స్,
డో.నెం.7-9-29, సాంబమూర్తి వీధి,
రామారావుపేట, కాకినాడ. సెల్: 98490 12112

IN THE COURT OF THE 5th ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KAKINADA
F.D.P. No.11/2025 in O.S. No.1056/2019

Between:
Gunnam Sathish Chowdary & others ...Petitioners/Plaintiffs
and
Mudunuri Rambabu ...Respondent/Defendant

To: Respondent:
Mudunuri Rambabu, S/o. Sanyasi Raju, aged 54 years, Business, D.No.3-20-2, Ramamohan Raja Nagar, Kakinada, Kakinada District

పై నెంబరు ఫైనల్ డిక్రీ పిటిషన్‌లో రెస్పాండెంట్/ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**17-07-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై శ్రీ కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై ఫైనల్ డిక్రీ పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది (శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

డి.సుబ్రహ్మణ్యం
వి.వి.వి.ఎస్.ఎల్. కిరణ్
ఎం.ధనుంజయరావు
అడ్వకేట్స్, సుభద్ర ఆర్కేడ్, కాకినాడ
సెల్: 9849715132

In the Court of the VII Addl. District Judge : Gudur
O.S.No. 2 / 2015

Shaik Khurshid Bee - Plaintiff
Vs
1. Shaik Jeelani Begum and 11 others - Defendants

Notice

To,
D6. Korthi Neelakanteswara Rao,
S/o Late **Krishnaiah,** R/o D.No.41-3-6, Rangaiah Naidu Street, Budampeta, Kakinada, East Godavari District.

పై నెంబరున వాది దావా షెడ్యూలు ఆస్తులను భాగపంపకములు జరిపించమని కోరుతూ పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే22-07-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yussaf, B.Com., B.L.,
K.Shafie, B.A., B.L.,
వాది తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

IN THE COURT OF THE 4th ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KAKINADA
O.S. No.615/2024

Between:
Pilla Sailakshmi ...Plaintiff
and
1) **Palacharla Suryakumari**
2) **Palacharla Bhavanarayana** ...Defendants

To: D1: Palacharla Suryakumari, W/o. Late Saibabu, aged 62 years, Landlady, near Bethala Gudi Ramalayam, Gudaparthi - 533 434, Vetlapalem, Samalkota Mandal, Kakinada District.
D2: Palacharla Bhavanarayana, S/o. Late Saibabu, aged 33 years, Private Employee, near Bethala Gudi Ramalayam, Gudaparthi - 533 434, Vetlapalem, Samalkota Mandal, Kakinada District.

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**18-07-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

డి.సుబ్రహ్మణ్యం
వి.వి.వి.ఎస్.ఎల్. కిరణ్
ఎం.ధనుంజయరావు
అడ్వకేట్స్, సుభద్ర ఆర్కేడ్, కాకినాడ
సెల్: 9849715132

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టులో, కాకినాడ
E.A.No.275/2024 in E.P.No.1/2022 in O.S.No.48/2015

Between:
T.SUBHA ...DHr
మరియు
1) **చేమకుర్తి సుబ్బారావు**
2) **చేమకుర్తి మైథిలి** ..JDrs

To:
JDr1: చేమకుర్తి సుబ్బారావు, S/o. (లేటు) రాధా కృష్ణమూర్తి, వయస్సు 60 సం॥లు, వ్యాపారం, డో.నెం.3-16బి/22బి, ప్లాట్ నెం.95, పోస్టల్ కాలనీ, కాకినాడ సిటీ, కాకినాడ జిల్లా.
JDr2: చేమకుర్తి మైథిలి, W/o. సుబ్బారావు, వయస్సు 52 సం॥లు, గృహిణి, డో.నెం.3-16బి/22బి, ప్లాట్ నెం.95, పోస్టల్ కాలనీ, కాకినాడ సిటీ, కాకినాడ జిల్లా.

పై నెంబరు అమలు గ్రంథములో 1వ మరియు 2వ JDrs అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసు సమన్లు పంపించినను అందుకొనక Evade చేయుచున్నందున ది.**07-07-2025**వ తేదీన ఉదయం గం॥ **10.30** ని॥ల లగాయతు మీరు ఇరువురు శ్రీ కోర్టువారి ఎదుట హాజరయి, ఆక్షేపణలు ఉన్నయెడల తెలియపరచుకొనవలెను. లేనియెడల శ్రీ కోర్టువారు మీ పరోక్షమందు తీర్మానింతురని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

భమిడిపాటి వెంకటరామ శర్మ
D.V.S.S. సుజన
న్యాయవాదులు, కాకినాడ, సెల్: 9246589838

Before the Consumer Disputes Redressal Commission-II, Rajamahendravaram
C.C. No. 20/2025

Between:
గువ్వల యోగేష్ వర్మ, S/o. నాగరాజు, డో.నెం. 27-8-7, మఠం వీధి, రాజమండ్రి. ***...Complainant***
AND
1. M/s. Raki Avenues Pvt. Ltd., Rep. by మేనేజింగ్ డైరక్టర్: రామయ్య వేణు, ప్లాట్ నెం. 28, బలరామకృష్ణరాజు నగర్, వెంకటకృష్ణా గార్డెన్, గెయిల్ ఆఫీస్ వెనుక, ఆనాల వెంకట అప్పారావు రోడ్, రాజమండ్రి.
2. రామయ్య వేణు, S/o. రామయ్య, మేనేజింగ్ డైరెక్టర్, M/s. Raki Avenues Pvt. Ltd., ప్లాట్ నెం. 28, బలరామకృష్ణరాజు నగర్, వెంకటకృష్ణా గార్డెన్, గెయిల్ ఆఫీస్ వెనుక, ఆనాల వెంకట అప్పారావు రోడ్, రాజమండ్రి.
3. చంద్రకాంత్ వేణు, డైరక్టర్, M/s. Raki Avenues Pvt. Ltd., ప్లాట్ నెం. 28, గెయిల్ ఆఫీస్ వెనుక, రాజమండ్రి.
4. రాగిణి వేణు, అడిషనల్ డైరక్టర్, M/s. Raki Avenues Pvt. Ltd., ప్లాట్ నెం. 28, గెయిల్ ఆఫీస్ వెనుక, రాజమండ్రి.

...Opposite Partiers

పై నెంబర్ కేసులో 1, 2, 3, 4 అపోజిట్ పార్టీస్ అయిన మీకు కమీషను ద్వారా నోటీసులు పంపిన మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకముగా తిప్పివేసినారు. కావున **ది. 03-7-2025వ తేదీ ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు ద్వారా గాని పై కమీషను ఎదుట హాజరు అయ్యి పై కేసులో మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేని యెడల సదరు కేసును మీ పరోక్షముగా శ్రీ కమీషను వారు తీర్మానించెదరు.

(శ్రీ కమీషను వారి ఉత్తర్వుల ప్రకారం)

సిహెచ్.జ్యోత్స్న
బొమ్మన సత్యనారాయణ
రాజమండ్రి అడ్వకేట్స్
ది.30-6-2025 రాజమహేంద్రవరం

INTHE COURT OF THE HONBLE PRINCIPAL SENIOR CIVIL JUDGE RAJAMAHENDRAVARAM
I.A326/2025 in I.P. No: 11/1993

Between:
Namburi Seetharama Raju(Died)
Namburi Venkateswara Raju (Died) (Elder son of N Seetharama Raju)
1. Namburi Trimurtuluraju, son of Namuri Seetharama Raju (late), Hindu, aged 57 years, cultivation, resident of Door No: 4-130, Chinakondepudi Village, Seethanagaram Mandal (Younger Son N Seetharama Raju)
2. Dandu Parvathi(Daughter of N Seetharama Raju)
3. Namburi Padmavathi (wife of Namburi Venkateswara Raju)
4. Jampana Parvathi Devi (Elder daughter of Namburi Venkateswara Raju)
5. Byrraju Sri Divya (younger daughter of Namburi Venkateswara Raju)

...Petitioners/LR's of the deceased 16 respondent
And

1. M/s Kurivella General Stores, Seethanagaram, by partners Kurivella bora Subbarao & Venkata Raju, Seethanagaram.
2. Kurivella Subbarao, S/o Venkata Swamy, Hindu, aged 63 years, Seethanagaram.
3. Kurivella Venkataraju, S/o Venkata Swamy, Hindu, aged 55 years, Seethanagaram.
4. Kurivella Krishna Murthy, S/o Subbarao, Hindu, aged 38 years, Seethanagaram.
5. Kurivella Venkata Swamy, S/o Venkata Swamy, Hindu, aged 35 years, Seethanagaram Respondents 1 to 5/ Petitioners
6. Sri Venkata Krishna Oil Mills, Seethanagaram, by partner, Kurivella Naga Venkata Durga Satyawathi, Seethangaram.
7. Peddinti Venkata Rao, S/o Not known, Hindu, aged 50 years, Doctor, Seethanagaram Mandal.
8. Kancharla Veerraju, S/o Venkata Ramana Murthy, Hindu, aged 25 years, Type Institute, Peddadavari Veedhi, innespeta, Rajamahendravaram.
9. Kancharla Mohan Rao, S/o Venkata Ramana Reddy, Hindu, aged 30 years, Type Institute, Peddadavari Veedhi, Innespeta, Rajamahendravaram.
10. Kancharla Seeta Mahalaxmi, W/o Venkata Ramana Reddy, Hindu, aged 60 years, Sons protection, Peddadavari Veedhi, Innespeta, Rajamahendravaram.
11. Pasalapudi Veerraju, S/o not known, Hindu, aged 60years, Business, Chelluru, Ramachandrapuram.
12. Pasalapudi Chalapathi Rao, S/o Veerraju, Hindu, aged 40 years, Business, Chelluru, Ramachandrapuram.
13. Pasalapudi Narasimha Rao, S/o Veerraju, Hindu, aged 35 years, D.No.70-3B-7/2A, Sarada Nagar, RTC Colony, Ramanayya Peta, Kakinada.
14. Chirravuru Nageswara Rao, S/o Veerabhadram, Hindu, aged 45 years, Employee, Depot, Manager, APSRTC, Kodada, Krishna District.
15. Kurevella Ratnam Mutyamani, W/o Venkata Swamy, Hindu, aged 30 years, Housewife, D.No.50-1-23, Jagannadhapuram, Kakinada, K.D.M.C.
16. Bondada Bandari Visalakshmi, W/o Somaraju, Hindu, aged 30 years, Jaggampeta, Peddapuram D.M.C.
17. Obilisetti Satya Narayana Murthy, S/o Venkateswara Rao, Hindu, aged 40 years, Gold Merchant, Bheemavaram.
18. Obilisetti Venkateswarulu, S/o not known, Hindu, aged 50 years, Gold beps Merchant, Bheemavaram.
19. Adabala Laxminarayana, S/o Satyanarayana, Hindu, aged 50 years, Business, Seethanagaram.
20. Kollepara Pallamurty, S/o: Manikyala Rao, Hindu, aged 40 years, Medical Shop, Seethanagaram.
21. Dulla Aravalu, S/o. Maha laxmi, Hindu, aged 55 years, Cultivation, Venkata Krishnapuram, Seethanagaram.
22. Thotla Narayudu, S/o Peddeyya, Hindu, aged 60 years, Cultivation, Muggalla, Seethanagaram Mandal.
23. Kurevella Subbarao, S/o Sree Ramulu, Hindu, aged 50 years, Business, Seethanagaram.
24. Kunala Rama Krishna, S/o Panakala Rao, Hindu, aged 35 years, Business, Sri Lakshmi Venkateswara Rao Hardware and Lock syndicate, Khambham vari Street, Rajamahendravaram.
25. Korukonda Laxminarayana, S/o Sree Rama Atchyuta Venkata Subbarao, Hindu, aged 45 years, D.No. 4-28, Plot No.78, Sai Nagar, Bank Colony, Vakalapudi, Kakinada.
26. Korukonda Naga Venkata Surya Satya Narayana, S/o Sree Rama Atchyuta Venkata Subbarao, Hindu, aged 30 years, Business, C/o Surya General Stores, Kandakam Street, Rajamahendravaram.
27. Velaga Satya Laxmi Kumari, W/o Venkata Krishna Rao, Hindu, aged 35 years, House wife, old building, Markandeya, Tuni, D.M.C.
28. Velaga Venkata Ramana, S/o Balayya, Hindu, aged 40 years, Business, Kotananduru, Tuni.
29. Velaga Paparao, S/o Balayya, Hindu, aged 60 years, Business, Kotananduru, Tuni.
30. Korukonda Gangaraju, S/o Satyanarayana Murthy, Hindu, aged 65 years, Cultivation, Karanam Street, near girls high school, Kothapeta, D.M.C.
31. Kolluru Koteswara Rao, S/o Venkateswara Rao, Hindu, aged 50 years, Business, Eluru.
32. Kunala Panchamukhi, Anjaneyulu, S/o Nookayya, Hindu, aged 35 years, Employee, Visakha Steel Plant Stores Dept., Jaggayyapeta, Vijaywada.
33. Kunala Venkataratnamma, W/o Venkata Ramayya, Hindu, aged 35 years, Housewife, D.No.23-16-31/1, Lalithanagaram, Rajamahendravaram.
34. Pullipudi Satyanarayana Murthy, S/o Satyanarayana, Hindu, aged 60 years, Business, D.No:50-1-6, Main Road, Jagannadhapuram, Kakianda, K.D.M.C.
35. Alavala Venkateswara Rao & Co., by proprietor, Alavala Venkateswara Rao, Nalam Bheemaraju Street, Rajamahendravaram.
36. Padmanabha Textiles, by Proprietor, Padmanabha Venkata Kondala Rao, Shop No.23, Mahatma Gandhi, Cloth Market, Thadithota, Rajamahendravaram
37. Songa Jacob, S/o Rajaratnam, Hindu, aged 51 years, Lecture, Govt. Degree College, Seethanagaram, R.D.M.C
38. Kotha Venkata Ramana A. Regd .firm by partner kotha raguram khai dikottula veedi, Rajamahendravaram
39. Chatla vasanta kumar,w/o.Narasimhamurthy Hindu, Aged 45yrs property, seethanagaram
40. Kotha Rama Krishna, S/O Sreeramulu, Hindu, Aged 45yrs D.NO: 35-8-17, Leelavattu, Residency, mangalavarpeta, Rajamahendravaram
41. Sekha machararamarao, S/O.Jagapathi ramayya, Hindu, Aged 45yrs P.E.T govt,high school seethanagaram rural development municipal corporation
42. Sekha maha lakshmi, W/O.Ramarao, Hindu, Aged 36yrs Housewife P.E.T govt,high school seethanagaram rural development municipal corporation
43. Chatla Narasimhamurthy, S/O.pattabhi, Hindu, Aged41yrs Teacher Goverment high school, seethanagaram
44. Pochanapeddy Venkata murali Krishna, S/O.Kameswararao Hindu ,Aged 44yrs Lecturer, Rajamahendravaram
45. State Bank of India, Seethanagaram,
46. Neti Venkata Ratnam W/o venkatarao Hindu Aged 57yrs,.Peddapuram. .
47. Grandhi Venkata sivudu ,S/O. Govindaraju, Hindu Aged 25yrs, Business, Peddapuram
48. Pachipulu parvathi ,W/O. Atchutaramayya, Hindu, Aged 32yrs, streedhana, Peddapuram
49. Atmuri Rajesh, S/O. ASN veeranjaneyyulu Hindu aged 24yrs, business, Peddapuram.
50. Chodasetti Venkata Satya surya Durga Naga Tulasi sri lakshmi, D/o Chodasetty Ramarao, Hindu, aged 20 years, father's protection, Rajupalem, H/o Seetanagaram.
51. M/s. Jana lakshmi industries, venkatarayapuram, Tanuku.64 managingh partner, Y.T.Raja; Tanuku, T.D.M.
52. M/s. Jaya lakshmi fertiliserts, Venkata rayapuram, Tanuku.64 managingpartner, Y.T. Raja; Tanuku.
53. Government of India rep. by secretary, finance department New Delhi. Sarada adalat court, New Delhi.

...Respondents 6 to 53 / Respondents 1 to 15 & 17 to 48

పై నెంబరు **IA326/2025 I.P.11/1993** పిటీషన్ లో పైన తెలిపిన రెస్పాండెంట్లు కాని ఎవరికైన ఏమైన అభ్యంతరములు ఉన్న యెడల **ది.14-07-2025** సం॥రం తేదీ ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్ పై కోర్టు వారు చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకొందురని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **పి.నందకిషోర్**
30-06-2025 అడ్వకేట్,రాజమండ్రి

ప్రజాశక్తి డాక్టర్స్ డే

ప్రత్యేక అనుబంధం

తూర్పుగోదావరి, కాకినాడ

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలు

1 జులై 2025

Advt.feature

BHASKAR IVF
FERTILITY CENTRE
తల్లిదండ్రులు అవ్వాలనే మీ కలను సాకారం చేసుకోండి.
Get a Baby Soon
అంతర్జాతీయ అత్యాధునిక ఫెర్టిలిటీ ట్రీట్‌మెంట్ అందుబాటు ధరలలో
IVF
Dr.V.Pradeepthi Karuna
M.B.B.S., M.S., PGDART, AART
(Obst.Gynec) Gynecologist & Infertility Specialist
ప్రసూతి మరియు సంతాన సాఫల్యతా వైద్య నిపుణులు
మా వద్ద అందుబాటులో గల చికిత్సలు:
IUI | IVF | ICSI | LAH | PGS | PGT | DONOR PROGRAM
TESA | PESA | LAPROSCOPY | HYSTEROSCOPY
హెడ్ పోస్టాఫీస్ ఎదురుగా- మెయిన్‌రోడ్, కొత్తపేట - 533223
150,000+ SUCCESSFUL IVF STORIES | 74% SUCCESS RATE | 250+ FERTILITY SPECIALISTS | 140+ CENTRES PAN INDIA
రిజిస్ట్రేషన్ మరియు అపాయింట్‌మెంట్ కోసం సంప్రదించండి. 9966330223

ప్రాణ దాతలు వైద్యులు

"ఊపిరి" మూడు అక్షరాల పదమే అయినా దీని విలువ అనంతం. శ్వాస ఆగిపోతే మనిషి శాశ్వతంగా ఈ లోకం నుంచి నిష్క్రమించినట్టే. మనిషిని నడిపించే యంత్రం గుండె అయితే దాని లబ్.. డబ్ శబ్దాన్ని శాశ్వత పరిచేది వైద్యుడు. అమ్మ జన్మనిస్తే డాక్టర్ పునర్జన్మనిస్తాడు. భూమిపై అత్యంత విలువైన ప్రాణాన్ని కాపాడే శక్తి వైద్యునికే సొంతం. అందుకే వారిని ప్రాణదాతలుగా కీర్తిస్తారు. నేడు జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రజాశక్తి అందిస్తున్న ప్రత్యేక కథనం.

ప్రజాశక్తి – మామిడికుదురు

డాక్టర్ బిధాన్‌చంద్ర రాయ్ గౌరవార్థం 1991 జూలై 1న మొదటిసారిగా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఆరోగ్య రంగానికి ఆయన చేసిన కృషికి, చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన పుట్టిన రోజును వైద్యుల దినోత్సవంగా 6లో..

Happy Doctors Day
MAURYA HOSPITAL
మౌర్య హాస్పిటల్
అడ్వాన్స్‌డ్ యురాలజీ, లిథోట్రిప్సీ, ఆండ్రాలజీ & మెటర్నిటీ, గైనకాలజీ సెంటర్
Celebrating 6 ANNIVERSARY
డా॥ పుల్ల ప్రసాద్
M.B.B.S., M.S, M.Ch (Uro) (SVIMS)
Urologist & Andrologist
Genito Urinary & Renal Transplant Surgeon
డా॥ పుల్ల దేవి స్వప్నిక
M.B.B.S., M.S, (OBG)
Obstetrician & Gynecologist
Infertility Specialist
కాకినాడ జిల్లాలో అత్యాధునిక థులియమ్ ఫైబర్ లేజర్ ద్వారా కిడ్నీలో రాళ్ళు మరియు ప్రోస్టేట్ ఆపరేషన్లు ఇప్పుడు మౌర్య హాస్పిటల్ నందు అందుబాటులో కలవు.
డా॥ ఎన్.టి.ఆర్ వైద్య సేవలు మరియు హెల్త్ ఇన్సూరెన్స్ వైద్య సేవలు అందుబాటులో కలవు
అపాయింట్‌మెంట్ కొరకు 9444888369 సంప్రదించండి
మౌర్య హాస్పిటల్
డో.నెం. 19-7-21, మంత్రిప్రగడ వారి వీధి, జ్యోతుల మార్కెట్ దగ్గర, సినిమా రోడ్డు, కాకినాడ - 1.

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
నిత్యం ప్రజల ఆరోగ్యం మరియు శ్రేయస్సు కోరుతూ... అహర్నిశలు శ్రమిస్తున్న ప్రభుత్వ వైద్యులందరికీ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం
సిహెచ్.ఎస్.విల్సన్‌పాల్ – జిల్లా కార్యదర్శి, తూర్పుగోదావరి జిల్లా
ఎం.వి.బి.రామకృష్ణ – జిల్లా ఉపాధ్యక్షులు, తూర్పుగోదావరి జిల్లా
పి.మురళీకృష్ణ – కార్యదర్శి, రాజమండ్రి రూరల్ తాలూకా యూనిట్
కె.ఎన్.మూర్తి – ఉపాధ్యక్షులు, రాజమండ్రి రూరల్ తాలూకా యూనిట్
ఎం.వి.ఎన్.ప్రసాధ్ – కార్యదర్శి, మండపేట తాలూకా యూనిట్
నాగిరెడ్డి రామకృష్ణ – ఆరోగ్య మిత్ర, కడియం

GSR
GORANTLA SANTHARAO MEDICAL CENTER
గోరంట్ల శాంతారావు మెడికల్ సెంటర్
OUR SPECIALITY MEDICAL SERVICES
మా హాస్పటల్ నందు ప్రత్యేకంగా అందుబాటులో ఉన్న చికిత్సలు
Dr. Ravi Ram Kiran Gorantla
MD (General Medicine) DM (Neuro)
డా. రవి రామ్ కిరణ్ గోరంట్ల
ఎండి (జనరల్ మెడిసిన్) డిఎం (న్యూరో)
Dr. Rekha.P
MBBS.MD, Obsetetric and Gynaecology
FMAS Laproscopic surgeon
APMC Regd No : 101469
డా. రేఖ.పి
ఎంబీబీఎస్.ఎండి., FMAS, ప్రసూతి వైద్య నిపుణులు
స్ట్రోక్ - పక్షవాతము | ఫిట్స్ - మూర్ఛవ్యాధి | తలనొప్పి - మైగ్రేన్ | మెడనొప్పి | నడుమునొప్పి | గర్భిణులకు చెకప్ | రిస్క్ గర్భిణులకు | రక్తహీనత | ఉమ్మనీరు తగ్గిపోవడం | బిడ్డ బరువు తక్కువ ఉండుట
Rh-Ve Pregnancy
Laparoscopic Surgeries
OP TIMINGS : 9:30 AM to 1:30 PM & 5:30 PM to 7:30 PM
ఆదర్శ్ నగర్, హుకుంపేట, తూర్పు రైల్వే స్టేషన్ రోడ్, రాజమండ్రి. ☎ : 0883-2412233, ✆ : 6301805233

ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరి

డాక్టర్ కె.సత్యవతి, పిహెచ్‌సి వైద్యాధికారి, లూటుకుర్రు

ప్రస్తుత కాలంలో సంభవించే సీజనల్ వ్యాధులపై వైద్య ఆరోగ్య సిబ్బంది పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ కె.సత్యవతి సూచించారు డాక్టర్స్ డే సందర్భంగా ఆమె ప్రజాశక్తితో మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి శుక్రవారం క్లోరినేషన్, శానిటేషన్ చేయడం ద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రస్తుత సీజన్‌లో కాచి చల్లార్చిన నీటినే తాగాలన్నారు. వండిన ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా మూతలు పెట్టుకోవాలన్నారు. వీలైనంత వరకూ వేడి పదార్థాలు తీసుకోవాలన్నారు. ఆహారం తీసుకునే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, బయట ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. సీజనల్ వ్యాధులకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని, వైద్య ఆరోగ్య సిబ్బందితో పాటుగా ఇటీవల నియమితులైన ఎంఎల్ హెచ్‌పిలు అందుబాటులో ఉంటారన్నారు. వారి సూచనలు, సలహాలు పాటించాలని, వారు అందించే వైద్య సేవలను వినియోగించుకోవాలని ఆమె కోరారు.

పరిసరాల శుభ్రతతో వ్యాధులు దూరం

బి.అప్పారావు, సిహెచ్‌ఒ, అంబాజీపేట

పరిసరాల శుభ్రతతో వ్యాధులు దూరమవుతాయని అంబాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్‌ఒ బి.అప్పారావు అన్నారు. పిహెచ్‌సి పరిధిలో గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నిత్యజీవితంలో చేసే కొన్ని అశ్రద్ధ పనుల వల్ల రోగాల బారిన పడతామన్నారు. దానిని దృష్టిలో పెట్టుకుని ఇంటి పరిసరాల్లో మురుగనీటి నిల్వలు ఉండకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎవరైనా అనారోగ్యానికి గురైతే సొంత వైద్యం కాకుండా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించాలని సూచించారు.

జీవన విధానంలో మార్పు రావాలి

మానవ జీవితకాలం పెరగాలంటే జీవన విధానంలో మార్పురావాలి. వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత, కాలుష్య నియంత్రణ, మరుగు దొడ్ల వినియోగం, స్వచ్ఛభారత్, ఇలాంటి అంశాలపై ప్రతి ఒక్కరూ దృష్టి సారిస్తే ఆరోగ్యకరమైన జీవితం గడపవచ్చు. గర్భిణులు, బాలింతలకు అవసరమైన పోషకాహారంతో పాటు వైద్య సేవలు అందించి మాత శిశు మరణాలు తగ్గేలా కషి చేస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారికి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ వైద్య పరంగా సూచనలు, సలహాలు వివరిస్తూ చైతన్య పరుస్తున్నాం.

- డాక్టర్ కెఎన్.శ్రీనివాస్, వైద్యాధికారి, అంబాజీపేట

మాదకద్రవ్యాలు సమాజానికి చేటు

సమాజానికి తీవ్ర నష్టం కలిగించే మాదకద్రవ్యాలను అరికట్టేందుకు అందరూ చైతన్య పంతులు కావాలి. డ్రగ్స్‌కు బానిసలైతే ఆరోగ్యం పాడవుతుంది. యువత డ్రగ్స్ వైపు మరలకుండా తల్లిదండ్రులు కూడా దృష్టి సారించాలి. అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుంది. యుక్త వయసులో చెడు అలవాట్లకు బానిసైతే జీవితాంతం వాటి ప్రభావం ఉంటుంది. ధ్యానం, యోగాకు సమయం కేటాయించాలి. రోజుకు మూడు నుంచి నాలుగు లీటర్ల నీరు తాగాలి. పరగడుపున లీటర్ మంచినీరు తాగడం వల్ల అసాధారణమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఎన్నో అనారోగ్య సమస్యలకు నివారిణిగా పనిచేస్తుంది. ఈ విషయాన్ని వైద్యశాస్త్రం కూడా ధ్రువీకరించింది.

- డాక్టర్ జాన్‌లెవీ, వైద్యాధికారి, నగరం పిహెచ్‌సి

24 గంటలూ వైద్య సేవలు

ద్రాక్షారామ ఆరోగ్య కేంద్రంలో 24 గంటలూ వైద్య సేవలను అందిస్తున్నాం. గర్భిణులు, బాలింతలకు ప్రతి నెలా ఆరోగ్య సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు, సలహాలు ఇస్తున్నాం. ఇక్కడ ప్రసూతి వైద్య సేవలతో పాటు అన్ని వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. చిన్నారులకు సక్రమంగా వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నాం. అవుట్ పేషెంట్ సేవలనూ అందిస్తున్నాం. టిబి రోగులకు, హెచ్‌ఐవి రోగులకు సక్రమంగా వైద్యం అందిస్తూ మందులను ఇస్తున్నాం. దాతల సహకారంతో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. మరింత మంది దాతలు ముందుకొచ్చి సేవలందించాలని ఆమె కోరుతున్నారు.

- డాక్టర్ ఎం.రత్నసుధ, ద్రాక్షారామం

ఆలమూరు ఆసుపత్రిలో మెరుగైన సేవలు

సిహెచ్‌సి సూపరిండెండెంట్ శివశంకర్

ప్రజాశక్తి - ఆలమూరు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిహెచ్‌సి సూపరింటెండెంట్ ఎం.శివశంకర్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడారు. సాధారణంగా వర్షాకాలంలో వివిధ రకాల దోమలు, ఈగలు, క్రిమి కీటకాదులు వృద్ధి చెందుతాయన్నారు. సురక్షితమైన ఉత్తమ ఆహారం తీసుకోవడం వల్ల డయేరియా వంటి వ్యాధులను నివారించొచ్చన్నారు. అలాగే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఈ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. అన్ని వ్యాధులకు వైద్యం అందుబాటులో ఉందన్నారు. గైనిక్ విభాగానికి ఇద్దరు వైద్యులు అందుబాటులో ఉన్నారని వారి సేవలు వినియోగించుకోవాలన్నారు. సత్వర ఎమర్జెన్సీ వైద్యాన్ని అందించేందుకు వారంతా అందుబాటులో ఉన్నట్లు ఆయన వివరించారు. మండల పరిధి ప్రజలంతా ఈ వైద్య సేవలను తప్పక వినియోగించుకోవాలని ఆయన కోరారు.

వ్యాధులపై అవగాహన

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి రోగాలు రాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై ప్రజలను చైతన్య పరుస్తున్నామని ముక్కామల పిహెచ్‌సి వైద్యాధికారి టి.దివ్యశ్రీ అన్నారు. ఆమె ప్రజాశక్తితో మాట్లాడారు. సమాజంలో ప్రాంతాలను బట్టి వచ్చే వ్యాధులకు మందులు ఇచ్చే వైద్యులు చాలా మంది ఉన్నారు. అవి రాకుండా అవగాహన పెంచి వ్యాధిని తొలి దశలో గుర్తించి తగు చికిత్స అందించడానికి కృషి చేస్తామన్నారు. వ్యాధులు, వాతావరణ పరిస్థితులపై అవగాహనతోనే ఆనందకరమైన జీవితం గడిపే వీలుంటుందన్నారు.

- డాక్టర్ టి.దివ్యశ్రీ, వైద్యాధికారి, ముక్కామల

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

బి.మంగాదేవి, వైద్యాధికారి, అయినవిల్లి పిహెచ్‌సి

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అయినవిల్లి పిహెచ్‌సి వైద్యాధికారి బి.మంగాదేవి ప్రజలకు సూచించారు. జులై నుంచి నవంబర్ వరకు జ్వరాలు ప్రబలడానికి అనువైన వాతావరణం ఉంటుందన్నారు. నదీ తీర ప్రాంతాల ప్రజలు ఇప్పటికే జ్వరాల బారిన పడుతున్నారని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో మలేరియా, టైఫాయిడ్ వంటివి తీవ్ర ప్రభావాన్ని చూపే అవకాశం ఉంటుందన్నారు. జ్వరాలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేసవి నుంచి వర్షాకాలానికి మారిన సమయంలో వాతావరణంలో చోటు చేసుకున్న పరిస్థితులతో కొన్ని రకాల వ్యాధులు ప్రబాలుతుంటాయన్నారు. శరీర ఉష్ణోగ్రత 96/44 డిగ్రీల పారన్‌హీట్ నుంచి 99.5 డిగ్రీల ఫారన్‌హీట్ కంటే ఎక్కువ నమోదైతే జ్వరం బారిన పడినట్టు గుర్తించాలన్నారు. శరీరంలోకి ప్రవేశించే బ్యాక్టీరియాతో పోరాడేటప్పుడు కణాల నుంచి వెలువడే కొన్ని పదార్థాలు వేడి ఉత్పత్తిని పెంచుతాయన్నారు. దీని వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందన్నారు. జలుబు, సెగ్గడ్డలు, క్షయ, మూత్ర వ్యవస్థలో ఇన్ఫెక్షన్లు, టైఫాయిడ్, మలేరియా, డయేరియా తదితర వ్యాధులు వచ్చినప్పుడు జ్వరం వస్తుంది. రోజురోజుకు జ్వరం తీవ్రత పెరుగుతూ ఉంటే టైఫాయిడ్‌గా, చలి, చమటలు కలిగి రోజు విడిచి రోజు జ్వరం వస్తే మలేరియాగా గుర్తించాలన్నారు. జ్వరం వచ్చి ఒకటి రెండు రోజులు పాటు ఉంటే వైరల్ ఫీవర్‌గా భావించాలన్నారు.

సంతానం లేదని బాధపడాల్సిన అవసరం లేదు

ప్రసూతి, సంతాన సాఫల్యతా నిపుణులు డాక్టర ప్రదీప్తికరుణ

ప్రజాశక్తి-కొత్తపేట

సంతానం లేదని బాధపడాల్సిన అవసరం లేదని, తగిన చికిత్స ద్వారా సంతానం పొందే అవకాశం ఉందని అంటున్నారు డాక్టర్ ప్రదీప్తి కరుణ. ప్రజాశక్తితో ఆమె మాట్లాడారు. సంతాన లేమికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. ఇవి స్త్రీలలో, పురుషుల్లో వేర్వేరుగా ఉంటాయని తెలిపారు. స్త్రీలలో అండాశయ సమస్యలు, ఫెలోపియన్ గొట్టాల సమస్యలు, గర్భాశయ సమస్యలు, ఎండోక్రైన్ వ్యవస్థలో సమస్యలు, జీవనశైలిలో మార్పులు వంటివి సంతాన లేమికి దారితీయొచ్చన్నారు. పురుషుల్లో తక్కువ స్పెర్మ్ కౌంట్, స్పెర్మ్ చలనశీలత సమస్యలు, స్పెర్మ్ నిర్మాణ సమస్యలు, హార్మోన్ల అసమతుల్యత వంటివి సంతానలేమికి కారణమవుతాయి.

స్త్రీలలో సంతానలేమికి కారణాలు:

అండాశయాల సమస్యలు : అండాశయాలు సరిగా పనిచేయకపోవడం, అండాల విడుదల సమస్యలు లేదా పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (PCOS) వంటి సమస్యలు అండాల విడుదల ప్రక్రియను ప్రభావితం చేస్తాయి.

ఫెలోపియన్ గొట్టాల సమస్యలు : ఫెలోపియన్ గొట్టాలు మూసుకుపోవడం లేదా దెబ్బతినడం వలన అండం మరియు స్పెర్మ్ కలయిక జరగదు.

గర్భాశయ సమస్యలు : గర్భాశయంలో ఫైబ్రాయిడ్లు లేదా పాలిప్స్ వంటి పెరుగుదల, గర్భాశయం లైనింగ్ (ఎండోమెట్రియం) సమస్యలు లేదా గర్భాశయం యొక్క నిర్మాణ సమస్యలు సంతానలేమికి కారణం అయ్యే అవకాశం ఉందన్నారు.

హార్మోన్ల అసమతుల్యత : థైరాయిడ్ సమస్యలు లేదా ప్రొలాక్టిన్ హార్మోన్ స్థాయిలు పెరగడం వంటి సమస్యలు అండాల విడుదల, రుతుక్రమ సమస్యలను కలిగిస్తాయి.

జీవనశైలి కారకాలు : ధూమపానం, మద్యపానం, ఊబకాయం మరియు ఒత్తిడి వంటివి సంతానలేమికి దారితీయవచ్చు.

పురుషులలో సంతానలేమికి కారణాలు:

తక్కువ స్పెర్మ్ కౌంట్: వీర్యంలో తగినంత స్పెర్మ్ కణాలు లేకపోవడం సంతానలేమికి ప్రధాన కారణం.

స్పెర్మ్ చలనశీలత సమస్యలు: స్పెర్మ్ కణాలు స్త్రీ పునరుత్పత్తి మార్గంలో సరిగా కదలలేకపోవడం.

స్పెర్మ్ నిర్మాణ సమస్యలు : స్పెర్మ్ కణాలు అసాధారణంగా ఉండటం వలన అండం ఫలదీకరణం చెందడం కష్టమవుతుంది.

హార్మోన్ల అసమతుల్యత : టెస్టోస్టెరాన్ స్థాయిలు తక్కువగా ఉండటం లేదా ఇతర హార్మోన్ల సమస్యలు స్పెర్మ్ ఉత్పత్తిని ప్రభావితం చేయవచ్చు.

జీవనశైలి కారకాలు: ధూమపానం, మద్యపానం, ఊబకాయం, అధిక వేడికి గురికావడం మరియు కొన్ని రకాల మందులు స్పెర్మ్ నాణ్యతను ప్రభావితం చేస్తాయి. వయస్సు కూడా సంతానలేమిలో ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. స్త్రీలలో, అండాశయాల పనితీరు వయస్సుతో తగ్గుతుంది, మరియు పురుషులలో కూడా వయస్సుతో పాటు స్పెర్మ్ నాణ్యత తగ్గుతుంది తెలిపారు

సంతానలేమి చికిత్స : ఇన్‌ఫెర్టిలిటీ ట్రీట్‌మెంట్ అనేది పిల్లలు పుట్టడానికి ఇబ్బంది పడుతున్న దంపతులకు సహాయపడే చికిత్స. దీనిలో వివిధ రకాల చికిత్సలు ఉన్నాయి, వాటిలో ఐవిఎఫ్(ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్) ఐయుఐ(ఇంట్రాయుటెరిన్ ఇన్‌సెమినేషన్) ముఖ్యమైనవి. ఐవిఎఫ్‌లో, ల్యాబ్‌లో గుడ్లు, స్పెర్మ్ కలిపి పిండాన్ని అభివృద్ధి చేసి గర్భాశయంలో ఉంచుతారు. ఒక స్పెర్మ్‌ను నేరుగా గుడ్డులో ఇంజెక్ట్ చేస్తారు. దీనిని ఐసిఎస్ఐ(ఇంట్రాసైటోప్లాస్మిక్ స్పెర్మ ఇంజక్షన్) ప్రాసెస్ అంటారు. ఇది పురుష సంతానలేమి సమస్యలకు సహాయ పడుతుంది. ఐయుఐలో శుద్ధి చేసిన స్పెర్మ్‌ని గర్భాశయంలోకి నేరుగా ఉంచుతారు. ఇది సాధారణంగా తేలికపాటి సంతానలేమి సమస్యలకు పనిచేస్తుంది. సంతానలేమి చికిత్సకు ముందు వైద్యులు సమస్యను నిర్ధారించడానికి వివిధ పరీక్షలు చేస్తారు. కారణాలు తెలుసుకున్న తర్వాత, తగిన చికిత్సను సూచిస్తారు. వైద్యుల పర్యవేక్షణలో సరైన చికిత్స తీసుకుంటే సంతానలేమి సమస్యను అధిగమించవచ్చు.



నోటిని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలి

నోటిలో యాసిడ్ ఉత్పత్తి చేసే బ్యాక్టీరియా వల్ల దంతాల నిర్మాణం దెబ్బతినడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతుంది. చికిత్స చేయకుండా వదిలేస్తే నొప్పి, ఇన్ఫెక్షన్ మరియు దంతాల నష్టం కూడా వస్తుంది. అని డాక్టర్ పవన్ కుమార్ సూచించారు ఒక పంటి యాసిడ్లకు గురైనప్పుడు, ఇది క్రమం తప్పకుండా ఆహారం మరియు పానీయాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల జరుగుతుంది చక్కెర ది ఎనామెల్ కోల్పోతుంది ఖనిజాలు. ఖనిజాలు క్షీణించిన చోట నలుపు రంగు మారడం కనిపిస్తుంది, ఇది క్షీణతకు సంకేతం. ఎనామెల్ క్షీణిస్తుంది మరియు చివరకు విరిగిపోతుంది, ఒక కుహరాన్ని సష్టిస్తుంది. ఎక్కువ ఖనిజాలు పోయినట్లయితే, అది దారితీస్తుంది దంత క్షయం మరియు చికిత్స అవసరం. పేలవమైన నోటి పరిశుభ్రత పద్ధతులు దంత క్షయానికి కారణమవుతాయి. సరిపడా బ్రషింగ్ మరియు ఫ్లాసింగ్ చేయడం వల్ల దంతాల ఉపరితలంపై బ్యాక్టీరియా మరియు ఆహార వ్యాధుల అంటుకునే పొర ఫలకం ఏర్పడుతుంది. ఫలకం టార్టార్గా గట్టిపడుతుంది, ఇది సాధారణ బ్రషింగ్తో తొలగించడం కష్టం. టార్టార్ బ్యాక్టీరియా అభివద్ధి చెందడాని మరియు దంత క్షయాలను వేగవంతం. అనుకూల వాతావరణాన్ని అందిస్తుంది అని అన్నారు

– డాక్టర్ పవన్ కుమార్,
అన్నపూర్ణ డెంటల్ క్లినిక్, కొత్తపేట

'శ్రీ రామా'లో అందుబాటులో ఆధునిక వైద్యం

ప్రజాశక్తి - కొత్తపేట

కొత్తపేటలో శ్రీ రామా నర్సింగ్ హెూమ్ ఆసుపత్రి సామాజిక దక్పథంతో సాధారణ ఫీజు తో సేవలు అందిస్తూ, వైద్య రంగంలో తన దైన స్థానాన్ని పదిలం చేసుకోగలిగింది. 24 గంటల పాటు అన్ని రకాల వైద్య సేవల ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. స్త్రీ, ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ సత్యవరపువిశ్వనాథ్‌గాంధీ, డాక్టర్ అన్నపూర్ణ గాంధీ పర్యవేక్షణలో ఆసుపత్రిని నిర్వహిస్తున్నారు. ఆసుపత్రిలో ప్రసూతి, గుండె, మధుమేహం, జనరల్ వ్యాధులకు అత్యంత మెరుగైన వైద్యాన్ని ఇక్కడ అందిస్తున్నారు. సంతానలేమి సమస్యకు తమ వద్ద పరిష్కారం దొరుకుతుందని వైద్యులు చెబుతున్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ల్యాబ్, 24 గంటల పాటు వైద్యం, అంబులెన్స్ సదుపాయం ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. అన్ని రకాల పరీక్షలు ఇక్కడే చేస్తారు. రోగులకు మెరుగైన వైద్యం, సదుపాయాలు, రోగులతో వచ్చే సహాయకులకు అన్ని విధాలా సౌకర్యాలు ఈ ఆసుపత్రుల్లో దొరుకుతున్నాయి. సామాజిక బాధ్యతగా ఉచిత వైద్య క్యాంపులను కూడా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.

డాక్టర్ సత్యవరపు విశ్వనాథ్‌గాంధీ

డాక్టర్ అన్నపూర్ణ

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
వైద్య వృత్తిలో అమూల్యమైన సేవలు అందిస్తూ...
ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడానికి అహర్నిశలు శ్రమిస్తున్న
వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
డా॥ డి.సాయి కిషోర్ పిహెచ్‌సి వైద్యాధికారి పెదపళ్ళ
డా॥ ఎన్.లక్ష్మి స్నేహ పిహెచ్‌సి వైద్యాధికారిణి చొప్పెల్ల
డా॥ బి.అనంత రామకృష్ణ పిహెచ్‌సి వైద్యులు చొప్పెల్ల
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది
చొప్పెల్ల, పెదపళ్ళ, ఆలమూరు మండలం

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
వేట్లపాలెం, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా
ప్రజలకు మెరుగైన ఆరోగ్యం అందించేందుకు ఎల్లవేళలా వైద్య వృత్తిలో అమూల్యమైన సేవలందిస్తున్న వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
Dr. N.Pardesh Medical Officer & DDO - PHC, Vetlapalem
Dr. V.Roja Medical Officer (CAS) PHC- Vetlapalem

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
నిత్యం ప్రజల కొరకు, ప్రజాశ్రేయస్సు కోరుతూ,
రేయింబవళ్ళు శ్రమిస్తున్న జిల్లా ఉన్నతాధికారులకు,
మండల వైద్య అధికారులకు,
ఇవే మా డాక్టర్స్ డే శుభాకాంక్షలు
Dr. N.POOJA DDO, Rajapudi
Dr. M.MURALI CAS, Rajapudi
RAJAPUDI PHC
Jaggampeta Mandalam, Kakinada Dist.,

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబాజీపేట
డా॥ కె.ఎన్.శ్రీనివాస్ వైద్యాధికారి
డా॥ వి.గౌతమి వైద్యాధికారిణి
బి.అప్పారావు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్
ఎ.రాధా నరశింహం ఎం.పి.హెచ్.ఎస్. (ఎమ్)
మిత్రులకు, శ్రేయోభిలాషులకు, వైద్యాధికారులకు, తోటి వైద్య సిబ్బందికి డాక్టర్స్ డే శుభాకాక్షలు...
ఎమ్.భూలక్ష్మి పి.హెచ్.ఎన్.
జి.టి.వి.ఎస్.ప్రసాద్ సీనియర్ అసిస్టెంట్
ఎస్.ఎమ్.పి.శాంతాకుమారి హెచ్.వి.
పి.రవితేజ లాబ్ టెక్నీషియన్
జె.వి.ఎస్.ఆర్.ప్రసాద్, వి.మురళీకృష్ణ ఎ.వరప్రసాద్, వి.శ్రీహరి ఎం.పి.హెచ్.ఎ. (ఎమ్)లు
టి.రూతమ్మ, ఎన్.విజయదుర్గ, కె.దుర్గ, స్టాఫ్ నర్స్‌లు
ఎ.ఎన్.ఎం.లు, ఎం.ఎల్.హెచ్.పి.లు, ఆశా వర్కర్లు మరియు పి.హెచ్.సి. సిబ్బంది

సికిల్ సెల్ ఎనీమియా - అవగాహన

సికిల్ సెల్ ఎనీమియా (కొడవలి కణ రక్తహీనత) అనేది వంశ పారంపర్యంగా సంక్ర మిస్తున్న రక్త రుగ్మత. సాధారణంగా మనిషి రక్తంలోని ఎర్ర రక్త కణాలు గుండ్రంగా పెప్పెర్‌మింట్ల ఆకారంలో ఉంటాయి. ఈ కణాలు రక్తనాళాల ద్వారా శరీరమంతా ప్రయాణిస్తూ వివిధ అవయవాలకు ఆక్సిజన్‌ను సరఫరా చేస్తుంటాయి. అయితే కొంతమందిలో జన్యుసంబంధ మార్పుల వల్ల ఎర్ర రక్త కణాలు కొడవలి (సికిల్) ఆకారంలోకి మార్పు చెందుతాయి. ఈ సికిల్ సెల్ ఉన్నవారి రక్తకణంలోని ఒక జన్యువు సికిల్ సెల్‌గానూ, ఒకటి మామాలుగానూ ఉన్నట్లయితే అటువంటి వారిని సికిల్ సెల్ క్యారియర్లు అంటారు. వీళ్లకి మామూలుగా ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండవు. అయితే వివాహం చేసుకున్న దంపతులకు ఇటువంటి లక్షణాలు ఉన్నట్లయితే వారికి పుట్టిన పిల్లలకు రక్తకణంలోని రెండు జన్యువులూ వంపు తిరిగి ఉంటాయి. అటువంటి పిల్లలకు పుట్టుకతోనే ఆరోగ్య సమస్యలు మొదలవుతాయి. సాధారణ రక్త కణాల జీవితకాలం 120 రోజులైతే సికిల్ సెల్ రక్త కణాల జీవిత కాలం 20 నుంచి 25 రోజులు మాత్రమే. సికిల్ సెల్ రక్త కణాల జీవిత కాలం తక్కువగా ఉండడం వలన, వేగంగా కొత్త ఎర్రరక్త కణాలు ఉత్పత్తి కాకపోవడంతో ఈ వ్యాధి కలిగిన వారు రక్తహీనతకు గురవుతారు. అంతేకాక సికిల్ సెల్ రక్తకణాలు వంపు తిరిగి ఉండటం వల్ల రక్తనాళాల్లో రక్తం సరిగ్గా ప్రవహించలేక శరీర భాగాలకు ఆక్సిజన్ అందటం తగ్గిపోతుంది. అందువల్ల ఈ వ్యాధి ఉన్నవారు తగిన చికిత్స తీసుకోకపోతే చిన్న తనంలోనే చనిపోతారు. ఈ వ్యాధిగ్రస్తుల సగటు జీవిత కాలం 42-48 సవత్సరాలు. జన్యుపరమైన మార్పుల వలన ఏర్పడుతున్న ఈ రక్తహీనత జబ్బుకు సరైన మందులు లేవు.

భారత దేశంలో 17 రాష్ట్రాల్లో సికిల్ సెల్ డిసీజ్ సుమారు 20 లక్షల మంది కలిగి ఉన్నారని అంచనా. కేంద్ర ప్రభుత్వం మిషన్ మోడ్ 2047 పేరుతో సికిల్ సెల్ డిసీజ్ ను పూర్తిగా నిర్మూలించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దేశ వ్యాప్తంగా 200 జిల్లాలో 40 ఏళ్ల లోపు వయస్సు కలిగిన 7 కోట్ల మంది గిరిజనులకు 2025-26 నాటికి ప్రత్యేకంగా వ్యాధి నిర్ధారణ కోసం స్క్రీనింగ్ చేయాలని నిర్ణయించింది. కానీ 2022-23 సంవత్సరంలో 1 కోటి మందికి స్క్రీనింగ్ చేయాలని లక్ష్యం ఉండగా కేవలం 1,05,954 మందికి చేయగా 5,959 మందికి వ్యాధి నిర్ధారణ అయ్యింది. కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన లెక్కల ప్రకారం 2016-18 సంవత్సరాలలో 1,13,83,664 మందికి స్క్రీనింగ్ చేస్తే 9,96,368 మందికి పాజిటివ్ రాగా, 9,49,057 మందికి వ్యాధి లక్షణాలున్నాయి. వారిలో 47,311 మందికి వ్యాధి నిర్ధారణ అయ్యింది. ప్రపంచంలోనే వ్యాధి తీవ్రత అధికంగా ఉన్న దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉంది. ప్రతి సంవత్సరం సుమారు 40 వేల మంది పిల్లలు ఈ వ్యాధితో పుడుతున్నారని అంచనా. ప్రతి ఏటా 50 శాతం మంది పిల్లలు 5 సంవత్సరాల కంటే ముందే చనిపోతున్నారు. సికిల్ సెల్ రక్తహీనతతో పాటు రక్త రుగ్మతలు, రక్తాన్ని ప్రభావితం చేసే అనేక రకాల వ్యాధులను నివారించడానికి కేంద్ర కుటుంబ ఆరోగ్య మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలు విడుదల చేసినా వాటిని అమలు చేయడానికి ప్రభుత్వాలు పెద్దగా పట్టించుకోవడం లేదు

ఆటోసోమల్ రిసెసివ్ డిజార్డర్, గుర్తించకపోతే పేరెంట్ క్యారియర్‌ల ద్వారా ఒక తరం నుండి మరొక తరానికి వ్యాపిస్తుంది. తల్లిదండ్రులిద్దరిలో సికిల్ సెల్ హిమోగ్లోబిన్ లక్షణాలు ఉంటే ఈ వ్యాధి ఒక తరం నుండి మరొక తరానికి వ్యాపించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ప్రాణాంతకమైన మలేరియా లక్షణం అయిన ప్లాస్మోడియం ఫాల్సిపరమ్ నుండి నుండి గిరిజనుల ప్రాణాలను కాపాడడంలో సికిల్ సెల్ డిసీజ్ దోహదపడుతుందని జబల్‌పూర్‌లోని ట్రైబల్ హెల్త్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్ అధ్యయనం వెల్లడించింది. పరీక్షల్లో మలేరియా పాజిటివ్‌గా నిర్ధారణ అయిన 78 శాతం ఆదివాసీలు ప్లాస్మోడియం ఫాల్సిపరమ్ లక్షణాన్ని కలిగి ఉండగా, సికిల్ సెల్ ఎనీమియా ఎక్కువగా ఉన్నందున గిరిజనుల్లో మరణాల సంఖ్య తక్కువగా ఉంది. "సికిల్ సెల్ ఎనీమియాతో ప్రజలు ఎక్కువగా బాధపడుతున్న ప్రదేశాలలో మలేరియా ప్రాబల్యం తక్కువగా ఉంటుంది. సికిల్ సెల్ ఎనీమియా రోగులలో కూడా మలేరియా వైరస్ లక్షణాలు తక్కువగా ఉంటాయి" అని జబల్‌పూర్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన సీనియర్ పరిశోధకుడు డాక్టర్ జ్ఞాన్‌చంద్ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ లోని విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాల్లో ఉన్న దాదాపు 10 లక్షల గిరిజన జనాభాలో కనీసం పది శాతం మందికి ఈ జబ్బు లక్షణాలు ఉన్నాయి. అంటే ఈ లెక్కన లక్ష మందికి సికిల్ సెల్ ఎనీమియా లక్షణాలు ఉండవచ్చని వివిధ సంస్థల అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. విశ్వవిద్యాలయ స్థాయిలో ఆంధ్రా యూనివర్సిటీ "హ్యూమన్ జెనెటిక్స్" విభాగం వారు జరిపిన పలు శాంపిల్ సర్వేల లెక్కల ప్రకారం ఉత్తరాంధ్ర ఏజెన్సీ పరిసర గ్రామాల్లో నివసిస్తున్న గిరిజనేతరుల్లో కూడా ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తున్నాయి. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి కలిగిన వారు రోగనిరోధక శక్తిని పెంచేందుకు ఉపయోగపడే పోషక ఆహారాన్ని తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, తృణ ధాన్యాలు రోజువారీ ఆహారంలో తప్పకుండా తీసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం పోషక విలువలు కలిగిన బియ్యాన్ని సరఫరా చేయాలి. అయితే 2023-24, 2024-25, 2025-26 కేంద్ర బడ్జెట్లో ప్రభుత్వం ఆహార సబ్సిడీలకు నిధుల కేటాయింపులు భారీగా తగ్గించారు.

భారతదేశంలోని అధిక రాష్ట్రాలలో ఈ వ్యాధి నివారణకు ప్రత్యేక నివారణ ప్రాజెక్టులను చేపట్టారు. ఛత్తీస్‌గఢ్‌లో ప్రత్యేక పరిశోధనాలయం కూడా ఉంది. ఛత్తీస్‌గఢ్‌లో ఈ వ్యాధి నివారణకు దీనిపై పరిశోధనకు రాయ్‌పూర్‌లో ప్రత్యేకంగా సికిల్ సెల్ ఇన్‌స్టిట్యూట్‌నే నెలకొల్పి 12.43 లక్షల మందికి స్క్రీనింగ్ పరీక్షలు జరిపారు. 2008లో గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులు అధికంగా ఉండే 12 జిల్లాల్లో సికిల్ సెల్ ఎనీమియా కంట్రోల్ ప్రాజెక్టును చేపట్టింది. కేరళలో ఈ వ్యాధి బారిన పడినవారికి వైద్య ఖర్చుల కోసం రూ.20 వేలు ఇస్తున్నారు. దేశంలో ఇతర రాష్ట్రాల్లో ఎక్కడ కూడా ఇలాంటి ఆర్థిక సహాయం చేయడం లేదు.

దీర్ఘకాలం కామెర్లు ఉండటం, రక్తహీనతతో శరీరం పాలిపోయి ఉండటం, కాళ్లు, చేతుల వేళ్లు వాచి వంపు తిరిగి ఉండటం, ప్లీహం వాచిపోయి ఉండటం ఈ సికిల్ సెల్ వ్యాధి ప్రధాన లక్షణాలుగా ఉంటున్నవి. ఈ వ్యాధి నిర్ధారణకు జరిపే ప్రాథమిక రక్త పరీక్ష ఖరీదు చాలా తక్కువలోనే ఉంటుంది. రక్త నమూనాను సోడియం మెటా బై సల్ఫేట్‌లో కలిపి మైక్రోస్కోప్ కింద చూస్తే రక్తకణాలు గుండ్రంగా ఉన్నాయా? వంపు తిరిగి ఉన్నాయా? అని తెలుసుకోవడం ద్వారా వ్యాధి ఉందా లేదా అని నిర్ధారించుకోవచ్చు. ఈ వ్యాధి నిర్ధారణ ప్రాథమిక పరీక్షను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర (పిహెచ్‌సి) స్థాయిలోనే జరపవచ్చు.

సికిల్ సెల్ వ్యాధి చికిత్సకు సరైన మందులు లేనందున, సికిల్ సెల్ క్యారియర్లను గుర్తించి వారి మధ్య వివాహాలను నిరోధించడం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చు. ఈ వ్యాధిని త్వరితంగా నివారించాలని, నివారించకపోతే దుష్పరిణామాలు తప్పవని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నా

-వ్యాసకర్త ఎం.అడివియ్య ఎన్.పి.ఆర్.డి జాతీయ ఉపాధ్యక్షులు

> దీర్ఘకాలం కామెర్లు ఉండటం, రక్తహీనతతో శరీరం పాలిపోయి ఉండటం, కాళ్లు, చేతుల వేళ్లు వాచి వంపు తిరిగి ఉండటం, ప్లీహం వాచిపోయి ఉండటం ఈ సికిల్ సెల్ వ్యాధి ప్రధాన లక్షణాలుగా ఉంటున్నవి. ఈ వ్యాధి నిర్ధారణకు జరిపే ప్రాథమిక రక్త పరీక్ష ఖరీదు చాలా తక్కువలోనే ఉంటుంది. రక్త నమూనాను సోడియం మెటా బై సల్ఫేట్‌లో కలిపి మైక్రోస్కోప్ కింద చూస్తే రక్తకణాలు గుండ్రంగా ఉన్నాయా? వంపు తిరిగి ఉన్నాయా? అని తెలుసుకోవడం ద్వారా వ్యాధి ఉందా లేదా అని నిర్ధారించుకోవచ్చు. ఈ వ్యాధి నిర్ధారణ ప్రాథమిక పరీక్షను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర (పిహెచ్‌సి) స్థాయిలోనే జరపవచ్చు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
◆ డా॥ జి.రమ్య శైలజ, మెడికల్ ఆఫీసర్
◆ డా॥ వై.రాహుల్ ఆడమ్స్, మెడికల్ ఆఫీసర్
◆ డా॥ బి.వెంకటేష్, మెడికల్ ఆఫీసర్
మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది
ప్రజా శ్రేయస్సు కొరకు రేయింబవళ్ళు శ్రమిస్తున్న డాక్టర్లకు, వైద్య సిబ్బందికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
పేరూరు, అమలాపురం మండలం

ఆదర్శ యూరాలజీ సూపర్ స్పెషాలటీ మెటర్నిటీ నర్సింగ్ హోమ్
ఆదర్శ హాస్పిటల్
వడ్డిగూడెం, అమలాపురం
డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
ఆరోగ్యంతో జీవించేందుకు ఎల్లవేళలా వైద్య వృత్తిలో అమూల్యమైన సేవలు అందిస్తూ.., ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడానికి అహర్నిశలు శ్రమిస్తున్న వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
డా॥ వి.ఎల్.ఎన్. దీక్షితుల శ్రీనివాసులు M.S., MCH.,(Urology) మూత్రకోశ మరియు జననావయవ శస్త్ర చికిత్స నిపుణులు
24/7 SERVICE Contact 08856-234868 73825 33644
డా॥ వి.గిరిజా కుమారి M.B.B.S., G.D.O. ప్రసూతి మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
అనిల్ ఆర్థో & ప్లాస్టిక్ సర్జరీ హాస్పటల్
కాలేజి రోడ్, ట్రెండ్స్ ఎదురుగా, అమలాపురం, ఫోన్: 08856-233235, సెల్: 9522789345
ప్రజా శ్రేయస్సు కొరకు రేయింబవళ్ళు శ్రమిస్తున్న డాక్టర్లకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు
డా॥ వెంకట దుర్గా నీలిమ చొల్లంగి M.S, MCH (Plastic Surgery
డా॥ అనిల్‌కుమార్ చొల్లంగి M.S. (Ortho), F.I.J.R. Trauma & Joint Replacement Surgeon

రూ.6కోట్లతో రామచంద్రపురం ఏరియా ఆస్పత్రి అభివృద్ధి

11 ఏళ్లుగా సేవలు అందిస్తున్న సూపరింటెండెంట్ ప్రవీణ్

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం పరిసర ప్రాంతాల వైద్య అవసరాలను తీరుస్తోంది రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి. సుమారు 70 గ్రామాల ప్రజలు వైద్య సేవలకు దీనిపైనే ఆధార పడ్డారు. ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఎం.ప్రవీణ్ ఇక్కడ 11 ఏళ్లుగా వైద్య సేవలు అందిస్తున్నారు. డాక్టర్ దినోత్సవం పురస్కరించుకొని ప్రజాశక్తితో మాట్లాడారు. రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో 100 పడకలు ఉన్నాయని దీనిని మరింత అభివృద్ధి పరిచేందుకు రూ.6 కోట్లతో మరో 40 గదుల నిర్మాణం చేపట్టామన్నారు. ప్రతి సంవత్సరం లక్ష మంది రోగులకు ఏరియా ఆసుపత్రి వైద్య సేవలు అందిస్తుందన్నారు. 15 వేల మంది ఇన్ పేషెంట్లు సేవలు పొందుతున్నారని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో అందుతున్న వైద్య సేవలను పరిశీలించి మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన వివరించారు. ఏరియా ఆసుపత్రిలో వెబ్‌సైట్‌ను ప్రారంభించామని రోగుల సూచనలు సలహాలను ఈ వెబ్‌సైట్ ద్వారా తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్ మొట్టమొదటిసారిగా ఆసుపత్రిలో ఏర్పాటు చేశామని తెలిపారు. దీంతో 123 రకాల రక్త పరీక్షలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ ల్యాబ్‌లో నలుగురు టెక్నికల్ అసిస్టెంట్లు పనిచేస్తారని, నెలకు 23 వేల పరీక్షలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. దీంతోపాటుగా ఏరియా హాస్పిటల్‌లో బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేశామని ప్రతినెల 89 మందికి రక్తం అందజేస్తున్నామన్నారు ప్రైవేట్ హాస్పిటల్స్ కూడా ఈ రక్తదానాన్ని స్వీకరిస్తున్నాయని ఆయన వివరించారు. ఎయిడ్స్ బాధితుల కోసం ఎఆర్‌టి సెంటర్ గతంలో కాకినాడలో మాత్రమే ఉండేదన్నారు. దీన్ని ప్రస్తుతం ఆసుపత్రిలోనే ఏర్పాటు చేసి హెచ్‌ఐవి రోగులకు ఇక్కడే వైద్యం, మందులు అందిస్తున్నామని తెలిపారు. 3,650 మంది హెచ్‌ఐవి బాధితులు ఇక్కడ వైద్య సాయం పొందుతున్నారని తెలిపారు. రోగులకు అవసరమైన రెండు ఆక్సిజన్ ప్లాంట్లు 500 ఎల్‌సిఎం, 200 ఎల్‌సిఎంలు రోగులకు ఎప్పుడు సిద్ధంగా ఉంటాయని ఆయన వివరించారు.

ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి విల్సన్‌పాల్

ప్రజాశక్తి-కడియం

కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నేటికీ పట్టించుకోకపోవడం విచారకరమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్.ఎస్.విల్సన్ పాల్ ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులు అన్ని విధాలా నష్టపోయారన్నారు. ఉద్యోగులకు సంబంధించి సుమారు రూ.26వేల కోట్ల గురించిన వివరాలు నేటికీ తెలియలేదన్నారు. మధ్యంతర భృతి, డిఎల చెల్లింపుల హామీలు బుట్టదాఖల య్యాయన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో ఎఫ్ఆర్ఎస్ విధానం ద్వారా క్షేత్రస్థాయి సిబ్బంది చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, ఎఎన్ఎంలకు సుమారు 40 ఆన్లైన్ యాప్‌లు ఉన్నాయని వాటిని కుదించాలని కోరారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలు వర్ణణాతీతమన్నారు. ఒషనలైజేషన్ చేయకుండానే బదిలీలు చేపట్టడం,సొంత మండలాలలో పోస్టింగ్ ఇవ్వకూడదు అనే నిబంధనను ఉపసంహరించాలన్నారు. చర్చల ద్వారా మాత్రమే సమస్యలు పరిష్కారం సాధ్యమన్నారు కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగుల ఆరోగ్య పథకంలో (ఇ.హెచ్.ఎస్) భాగంగా నగదు రహిత కార్పొరేట్ వైద్యం అందించాలన్నారు. ఒపిఎస్‌ను అమలు చేయాలన్నారు.

9640375999 9700735999
శ్రీ స్కంధ హాస్పటల్స్
SRI SKANDHA HOSPITALS
HOPE LIVES HERE
24/7 Emergency Services
షుగర్,గుండె,ఊపిరితిత్తులు, మెదడు, నరముల సంబంధిత వ్యాధుల నిపుణులు
డా॥ కొప్పినీడి శ్రీహరి M.B.B.S., M.D., (ANAES), DIPLOMA IN DIABETOLOGY PG IN ADVANCE CARDIOLOGY General Physician & Critical Care Specialist

శ్రీరామ్ హాస్పటల్
కళా వెంకట్రావు స్ట్రీట్, భీకన్న హోటల్ దగ్గర, ఎస్.కె.బి.ఆర్.కాలేజ్ రోడ్డు, అమలాపురం, ఫోన్: 08856-231239, సెల్: 9912111239
డా॥ కొల్లు సునీత M.B.B.S., DA ఎనస్థీషియాలసిస్ట్, జనరల్ వైద్య నిపుణులు
డా॥ కొల్లు శ్రీనుబాబు M.S.FIAGES జనరల్, ల్యాప్రోస్కోపిక్ సర్జన్
ఎండోస్కోపి, ల్యాప్రోస్కోపిక్ సర్జరీ చేయబడును
లేజర్ ద్వారా నొప్పి లేకుండా పైల్స్, ఫిస్టుల, ఫిషర్ వెరికోస్ వెయిన్స్ (EVLT) చేయబడును.
మావద్ద లభించు వైద్యసేవలు : అన్నిరకముల జనరల్ సర్జరీలు, ఎండోస్కోపి పరీక్షలు, అత్యాధునిక ల్యాప్రోస్కోపిక్ సర్జరీలు, క్యాన్సర్ సర్జరీలు, ప్లాస్టిక్ సర్జరీలు, లివర్, షుగరు సంబంధిత వ్యాధులకు, లేజర్ సర్జరీలు, అన్నిరకముల ఎమర్జెన్సీ ఆపరేషన్స్ చేయబడును. అన్ని ప్రముఖ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డుదారులకు క్యాష్ లెస్ వైద్యసేవలు.

సుధీర్ హాస్పటల్
SUDHEER HOSPITAL ENT & GENERAL
ENT (చెవి, ముక్కు, గొంతు) & జనరల్ హాస్పటల్
చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు ప్రక్కన, కాలేజ్ రోడ్, అమలాపురం, సెల్: 8331807689, 8331807689
మావద్ద లభించు వైద్య సేవలు:
◆ ఇ.ఎన్.టి., ◆ ఐ.జి.యు / క్రిటికల్ కేర్ ◆ జనరల్ మెడిసిన్ ◆ ఎమర్జన్సీ ◆ జనరల్ సర్జరి ◆ అనస్తీషియా ◆ ప్రసూతి వైద్యం మరియు గైనకాలజీ ◆ పెయిన్ మేనేజ్‌మెంట్
అన్నిరకముల ఎమర్జెన్సీ కేసులు తీసుకోబడును.
డా॥ Y.సుధీర్‌కుమార్ M.D., Anesthesia, PDCC, FDM, FCCS మత్తు వైద్య నిపుణులు, డయాబెటాలజి స్పెషలిస్ట్, ఐసియు & ఇన్‌టెన్సివిస్ట్
డా॥ K.అనూష, M.S. ENT Ex. Senior Resident Kakinada Govt. Hospital చెవి, ముక్కు, గొంతు మరియు థైరాయిడ్ వ్యాధి నిపుణులు హెడ్ అండ్ నెక్ సర్జన్, అలెర్జీ స్పెషలిస్ట్
సంప్రదించు వేళలు: ఉ॥ 11 గం॥ల నుండి మ॥ 2 గం॥ వరకు, సాయంత్రం 4 గం॥ నుండి రాత్రి 8 గం॥ వరకు
సంప్రదించు వేళలు: సా॥ 6 గం॥ నుండి రాత్రి 8 గం॥ వరకు

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
చాణక్య నర్సింగ్ హోమ్
రాయవరం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. ఫోన్: 08857 - 235244
డా॥ ఎన్.టి.ఆర్. వైద్య సేవ
E.H.S. ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ కలదు
Dr. G.S.N.Reddy M.B.B.S. FAIMS, FCGP, DGO
Dr. G.Naveen Bharat MS., M.C.H. (Plastic Surgery)
Dr. P.Chandana MD, DVL (Skin & Cosmetology)
Dr. G.Gopi Ravi Teja M.S(Ortho)
Dr. M.Pratyusha MD (Gyn & Obg)

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
ప్రజా శ్రేయస్సు కొరకు రేయింబవళ్ళు శ్రమిస్తున వైద్యాధికారులకు, వైద్య సిబ్బందికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
డా॥ ఎం.శివశంకర్ మెడికల్ ఆఫీసర్ సిహెచ్‌సి-ఆలమూరు
డా॥ పి.హిమబిందు సిహెచ్‌సి వైద్యులు ఆలమూరు
డా॥ సిహెచ్.ప్రసన్న సిహెచ్‌సి వైద్యులు ఆలమూరు
డా॥ కె.స్వర్ణలత సిహెచ్‌సి వైద్యులు ఆలమూరు
డా॥ కె.సుభాషిణి సిహెచ్‌సి అనస్తీషియ వైద్యులు ఆలమూరు
డా॥ డి.శిరీష సిహెచ్‌సి వైద్యులు ఆలమూరు
డా॥ కె.సుష్మిత సిహెచ్‌సి వైద్యులు ఆలమూరు
డా॥ ఎన్.అభిలాష్ సిహెచ్‌సి వైద్యులు ఆలమూరు
మరియు వైద్య సిబ్బంది

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
నిత్యం ప్రజల కొరకు, ప్రజాశ్రేయస్సు కోరుతూ, రేయింబవళ్ళు శ్రమిస్తున్న జిల్లా ఉన్నతాధికారులకు, మండల వైద్య అధికారులకు, ఇవే మా డాక్టర్స్ డే శుభాకాంక్షలు
Dr. T.PRANEETH Superintendent, M.S., General Surgeon
Dr. P.VINUSHA M.D.,
Dr. R.MADHURI M.B.B.S.,
Dr. V.SRAVANA SANDHYA M.B.B.S.,
Dr. S.SANKAR RAO Dental Surgeon
Dr. P.R.S.G.VARMA
CHC, JAGGAMPETA
Jaggampeta Mandal, Kakinada Dist.,

తగిన జాగ్రత్తలతో సీజనల్ వ్యాధులు దూరం

కడియం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మణిజ్యోత్స్న

ప్రజాశక్తి-కడియం

వర్షాకాలం ప్రారంభం అయిన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది, తగిన జాగ్రత్తలతో వాటిని దూరం చేయొచ్చు అంటున్నారు కడియం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మణిజోత్స్న. వర్షాల నేపథ్యంలో ఇంటా బయటా కూడా నీరు నిల్వ ఉంటుంది. అలాంటి చోట్ల దోమలు పెరుగుతాయి. ఇళ్లలో ఉపయోగించని టైర్లు, రోళ్లు, డ్రమ్ములు వంటి వాటిలో నీరు నిల్వ ఉండిపోతోంది. ఇలాంటి చోట్ల దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఎక్కువ. ఎప్పటికప్పుడు నిల్వనీటిని తీసివేయాలి. ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే ని నిర్వహించాలి. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. వేడిగా ఉండే ఆహారం తీసుకోవాలి, కాచి చల్లార్చిన నీటిని తాగడం ద్వారా వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవాలని ఆమె చెబుతున్నారు. వాంతులు,విరేచనాలు, తీవ్రమైన జ్వరం ఉంటే నిర్లక్ష్యం చేయరాదని తెలిపారు. సొంతంగా వైద్యం చేసుకోకుండా వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకోవాలని తెలిపారు.

వ్యాధుల ప్రబలే కాలంలో జాగురూకత అవసరం

డాక్టర్ అనంత రామకృష్ణ

ప్రజాశక్తి ఆలమూరు

వర్షాకాలం నేపథ్యంలో వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చొప్పెల్ల పిహెచ్‌సి డాక్టర్ బి.అనంతరామకృష్ణ అన్నారు. ఈ కాలంలో రోగ నిరోధక వ్యవస్థలు బలహీనపడి వ్యాధులు సోకే ప్రమాదం ఉందన్నారు. వర్షాకాలంలో అనేక వైరస్‌లు, బ్యాక్టీరియా ఇతర వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ఇతర సీజన్లతో పోలిస్తే ఈ సీజన్లో వ్యాధులు రెట్టింపు అవుతాయన్నారు. చలి గాలి, తేమ వల్ల శిలీంద్రాలు, బ్యాక్టీరియా ఇతర సూక్ష్మజీవులు పెరుగుతాయన్నారు. ఫలితంగా మలేరియా, డెంగీ, టైఫాయిడ్, చికెన్ గున్యా, కామెర్లు, జలుబు వంటి రోగాలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటాయన్నారు. ఎవరైనా అనారోగ్యం పాలైతే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు.

శుభ్రతతో వ్యాధుల నివారణ

చొప్పెల్ల పిహెచ్‌సి వైద్యాధికారి లక్ష్మీస్నేహ

వరినరాల శుభ్రతతో వ్యాధుల నివారణ సాధ్యమవుతుందని చొప్పెల్ల పిహెచ్‌సి వైద్యాధికారి ఎన్.లక్ష్మీ స్నేహ అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు అనునిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. నిత్య జీవితంలో కొన్ని మనం చేసే అశ్రద్ధ పనుల వల్ల రోగాల బారిన పడుతూ ఉంటామన్నారు. వాటిని గుర్తుంచుకొని వీలైనంత దూరంగా ఉండాలని ఆమె సూచించారు. ఎవరైనా అస్వస్థతకు గురైతే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు.

నీటి నిల్వలతో అనారోగ్యం

పెద్దపల్ల పిహెచ్‌సి వైద్యాధికారి సాయి కిషోర్

నీటి నిల్వ వల్ల దోమలు, ఈగలు వద్ధి చెంది అనారోగ్యానికి కారణం అవుతాయని పెదపల్ల వైద్యాధికారి డి.సాయికిషోర్ అన్నారు. వర్షాల నేపథ్యంలో చిన్నారులు, వద్ధులు, గర్భిణులు, బాలింతలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎవరైనా అనారోగ్యానికి గురైతే వెంటనే ఆసుపత్రిలో సంప్రదించి వైద్య సేవలు పొందాలన్నారు. సీజనల్ వ్యాధులను తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

85 ఏళ్లుగా వైద్య సేవలో కమల నర్సింగ్ హోమ్

ప్రజావక్తి - రామచంద్రపురం

డాక్టర్ సి.స్టాలిన్
జనరల్ సర్జన్

డాక్టర్ సి.రామారావు
ఆర్థోపెడిక్

డాక్టర్ సి.కవిత
గైనకాలజిస్ట్

రామచంద్రపురం నియోజకవర్గంలో 85 ఏళ్లుగా వైద్య సేవలు అందిస్తూ ప్రజలు మన్ననలు అందుకున్న ఆసుపత్రి 'కమల నర్సింగ్ హోమ్'. డాక్టర్ స్టాలిన్ గారి హాస్పిటల్‌గా ప్రసిద్ధిగాంచిన కమల నర్సింగ్ హోమ్‌లో డాక్టర్ స్టాలిన్, డాక్టర్ రేణుకాదేవి వైద్య సేవలు అందించేవారు. తక్కువ ఫీజులకే మెరుగైన వైద్య అందిస్తున్నారు. నిరుపేదలంతా ఆసుపత్రిలో ఎక్కువగా వైద్య సేవలు వినియోగించుకుంటారు. ప్రసూతి కేసులను చూడటంలో డాక్టర్ రేణుకకు మంచి పేరుంది. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోని మహిళలు దాదాపుగా ఈ ఆసుపత్రిలో పురుడు పోసుకున్నవారే. అర్ధరాత్రి సమయంలోను ఇక్కడ వైద్య సేవలు లభించేవి. ప్రస్తుతం స్టాలిన్ తనయుడు డాక్టర్ రామారావు ఆర్థోపెడిక్ వైద్య రంగంలోనూ, ఆయన భార్య డాక్టర్ కవిత గైనకాలజీ విభాగంలోనూ సేవలందిస్తూ ఆసుపత్రిని ముందుకు నడిపిస్తున్నారు. ప్రస్తుతం ఆస్పత్రి వైద్య సేవలను విస్తరించేందుకు ఇంకా ఎక్కువ అవుట్ పేషెంట్లను ఇన్ పేషెంట్లను చేర్చుకునేందుకు ఆధునిక భవనాన్ని నిర్మిస్తున్నారు. 85 సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ స్టాలిన్‌కు పలువురు అభినందనలు తెలుపుతున్నారు.

ప్రాణదాతలు...వైద్యులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి ఏటా నిర్వహిస్తున్నారు. డాక్టర్ బిసి రాయ్ పుట్టిన రోజు, మరణించిన రోజు ఒక్కటే కావడం విశేషం.

డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ ఒక ప్రసిద్ధ వైద్యుడు, విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక కార్యకర్త మరియు రాజకీయ నాయకుడు. ఆయన 1948 నుంచి 1962 వరకు 14 సంవత్సరాలు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా కూడా పనిచేశారు. ఫిబ్రవరి 04, 1961న ఆయన 'భారతరత్న'ను అందుకున్నారు. 1976లో వైద్యం, సైన్స్, ప్రజా వ్యవహారాలు, తత్వశాస్త్రం, కళలు మరియు సాహిత్య రంగాలలో పనిచేస్తున్న ప్రముఖ వ్యక్తిని గుర్తించడానికి అతని జ్ఞాపకార్థం బిసి రాయ్ జాతీయ అవార్డును ఇస్తున్నారు.

వృత్తి వైద్యమే అయినా ప్రవృత్తి సేవా తత్పరత కావాలి. కాలంతో పాటు వచ్చిన మార్పులు వైద్యం అర్థాన్ని మార్చేశాయి. కార్పొరేట్ ఆసుపత్రుల హవా పెరిగాక సేవ అనే పదం దూరమైపోతుంది. నాడి పట్టుకుని వైద్యం చేసే నాథుడు కరవయ్యారు. వైద్యం కన్నా వైద్య పరీక్షలే ఎక్కువైన పరిస్థితి. పాత తరం వైద్యులు కొందరు ఇప్పటికీ విలువలకే కట్టుబడి ఉన్నారు. కాని నేడు చాలా మది వైద్యులు వైద్యాన్ని వ్యాపారంగా చూస్తున్నారు. వైద్యం అంటే ఖరీదైన వ్యవహారం అని, డాక్టర్ అంటే డబ్బులు గుంజుకునే మనిషిగా జనం భావించే పరిస్థితి వచ్చింది బతకాలి, బతికించుకోవాలి అన్న మనుషుల బలహీనత వైద్య రంగానికి, సంపాదనకు బలమైన ఆయుధంగా కొందరు వైద్యులు భావిస్తున్నారు ప్రతిబావంతులు వైద్య వృత్తిలోకి రావడం కూడా తగ్గిపోయింది కార్పొరేట్ శక్తులు ఆస్పత్రులు నిర్వహిస్తుండడంతో సంపాదన యావలో పడి సేవ అన్న పదానికి తిలోదకాలు ఇచ్చేశారు.

వైద్యంలో నమ్మకానికి అధిక ప్రాధాన్యం. వైద్యుడి పట్ల రోగికి రోగి చెప్పే దాని పట్ల వైద్యుడికి నమ్మకం ఉండాలి. ఒకప్పుడు ఫ్యామిలీ డాక్టర్లు ఉండేవారు జీవితకాలం ఒకే వైద్యుని వద్ద నమ్మకంతో చికిత్స చేయించుకునేవారు. ఫ్యామిలీ డాక్టర్ కూడా ఆ కుటుంబాన్ని తమ సొంత మనుషులుగా భావించి చిత్తశుద్ధితో సేవలందించే వారు. ఇప్పుడా పరిస్థితి కనుమరుగైయ్యింది. ఓ వైద్యుని వద్దకు వెళ్లాక అతను తీరుతో విసిగిపోయిన తరువాత మరో వైద్యుని వద్దకు పరుగులు తీస్తున్నారు. దీంతో ఉపశమనం మాట పక్కన పెడితే రోగి ప్రాణాల మీదికి వస్తుంది

విలువ లు కాపాడేవారు ఉన్నారు

విలువలు కాపాడు తూ వైద్య సేవకు ప్రతిరూపముగా నిలుస్తున్నారుకొందరు విలువలతో కూడిన వైద్యం అందిస్తూ సేవకు ప్రతిరూపముగా కొందరు వైద్యులు నిలుస్తున్నారు వీరిని ఆదర్శంగా తీసుకుని నేటి యువ వైద్యులు ముందుకు వెళ్లాలని పలువురు సూచిస్తున్నారు

వైద్యుల పట్ల సద్భావము పెంపొందాలి

వైద్యుల పట్ల రోగులకు సద్భావము పెంచేందుకు ప్రయత్నించాలి వైద్యుడు ఎప్పుడూ రోగిని ఇబ్బంది పెట్టాలని అనుకోరు. వైద్యం తీరు మారాలి రోగి మైండ్ సెట్ మారాలి

-డాక్టర్ కె వి సత్యనారాయణ స్వామి

కుటుంబ వైద్యుడు అనే విధానం రావాలి

కుటుంబ వైద్యుడు కి ఒక కుటుంబంలోని వారికి వచ్చే అన్ని రకాల అనారోగ్యాల పై అవగాహన ఉంటుంది ఆయన సలహాతో స్పెషలిస్ట్ వద్దకు వెళ్ళవచ్చు నేడు కుటుంబ వైద్యుడు అనే విధానం రావాలి

-డాక్టర్ కె వెంకటేశ్వరరావు.

మానవసేవే పరమావధిగా...

గోరంట్ల శాంతారావు మెడికల్ సెంటర్


డా.రవిరామ్‌కిరణ్ గోరంట్ల

డాక్టర్ రేఖ గోరంట్ల

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

మానవసేవే పరమావధిగా గోరంట్ల శాంతారావు మెడికల్ సెంటర్‌లో వైద్యం అందిస్తున్నామని డాక్టర్ రవిరామ్‌కిరణ్ గోరంట్ల అన్నారు. ఎవరికి ఏ అనారోగ్య సమస్య వచ్చినా, అన్ని రకాల వైద్య సదుపాయాలు తమ ఆసుపత్రిలో లభిస్తున్నాయని తెలిపారు. నగరంలో హుకుంపేట ఆదర్శనగర్‌లో తూర్పు రైల్వే స్టేషన్ రోడ్‌లో గోరంట్ల శాంతారావు మెడికల్ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. కార్పొరేట్ స్థాయి మల్టీ స్పెషాలిటీ సేవలు సామాన్య ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. అర్హత అనుభవం కలిగిన వైద్య సిబ్బందితో, నర్సింగ్ సిబ్బంది నిరంతర పరివేక్షణలో అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలను రోగులకు అదిస్తున్నామని తెలిపారు. ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ రేఖ ఆధ్వర్యంలో మహిళలకు అత్యుత్తమ వైద్యసేవలను అందిస్తున్నామన్నారు. గర్భిణులకు ఎప్పటికప్పుడు హెల్త్ చెకప్, హైరిస్క్ గర్భిణులకు వైద్యసేవలు, ఉమ్మనీరు తగ్గిపోవడం, బిడ్డ బరువు తక్కువగా ఉండుటం, ఎక్కువ సార్లు గర్భస్రావతం జరిగిన మహిళలకు అత్యుత్తమమైన రక్షణ వంతమైన సేవలను అందిస్తున్నారన్నారు. అలాగే బిపి, మధు మేహం, థైరాయిడ్ వంటి వాటితో బాధపడుతున్న గర్భిణులు, ఆర్‌హెచ్-వి గర్భం దాల్చిన మహిళలకు మెరుగైన సేవలు అందుతున్నాయన్నారు. అన్నిరకాల గర్భకోశ వ్యాధులకు చికిత్స అందిస్తున్నారన్నారు. సంతానం లేనివారికి సంతాన సాఫల్యత కోసం ప్రత్యేక చికిత్స అందుబాటులోఉందన్నారు. కేన్సర్ స్క్రీనింగ్, డెలివరీలు, సిజేరియన్లు, ట్యూబెక్టమీ, హిస్టిరెక్టమీ, లాప్రోస్కోపి, ఓపెన్ సర్జరీలు అందుబాటులో ఉన్నాయన్నారు.

పక్షవాతము, ఫిట్స్, మైగ్రేన్ తలనొప్పి, మెడ, నడుము నొప్పులు, తల తిరుగుట, తిమ్మిర్లు, మంటలు, మెదడువాపు, నరాల బలహీనత, పార్కిన్ సన్ వ్యాధి, మతిమరుపు, కాగ్నిటివ్ న్యూరాలజీ, కండరాల బలహీనతలకు అధునాత చికిత్స అందిస్తామన్నారు. బొటాక్స్ ఇంజక్షన్ వంటి సేవలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు.

గ్రామీణ ప్రాంతంలో కార్పొరేట్ వైద్యం

సూరారెడ్డి నర్సింగ్ హోమ్‌కే సొంతం

ప్రజాశక్తి - బిక్కవోలు

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్న ఆశయంతో వైద్యవత్తిని ఎంచుకున్న డాక్టర్ మల్లిడి కృష్ణారెడ్డి, తండ్రి ఆశయాలను గౌరవిస్తూ పందలపాకలో సూరారెడ్డి నర్సింగ్ హోమ్ పేర ఎమర్జెన్సీ అండ్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌ను స్థాపించారు. చిన్ననాటి నుంచి డాక్టర్ కావాలనే తపనతో కష్టపడి చదివారు. వైద్య విద్యను అభ్యసించి వైద్యునిగా మారి కలను సాకారం చేసుకున్నారు. ఇప్పుడు అనేక గ్రామీణ ప్రాంత ప్రజలకు నిర్విరామంగా వైద్య సేవలు అందిస్తున్నారు. పందలపాకలోని జడ్‌పి హైస్కూల్ రోడ్‌లో ఈ ఆసుపత్రిని నెలకొల్పారు. అత్యంత తక్కువ ఫీజులతో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందిస్తున్నారు. ఎంబిబిఎస్, డిప్లొమా గైనికాలజీ, డిప్లొమా డయాబెటాలజీ వంటి అర్హతలతో డాక్టర్ మల్లిడి కృష్ణారెడ్డి పర్యవేక్షణలో అనుభవజ్ఞులైన వైద్యులు, నర్సింగ్ సిబ్బందితో మెరుగైన సేవలు అందిస్తున్నారు. డాక్టర్ ఎం.కృష్ణారెడ్డితో పాటూ డాక్టర్ ఎం.లీలాసరెన్, .జనరల్ సర్జన్ డాక్టర్ ఎం.భార్గవి, ఇఎన్‌టి స్పెషలిస్ట్ డాక్టర్ జి.లక్ష్మణప్రసాద్, ఆర్థోపెడిక్ డాక్టర్ బి.లక్ష్మీనారాయణ, న్యూరాలజిస్ట్ డాక్టర్ పి.శశాంక్, కార్డియాలజిస్ట్ డాక్టర్ పివి.నిషాంత్, డెర్మటాలజిస్ట్ డాక్టర్ వి.సుధ, గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ ఎస్.వెంకటరెడ్డి, పల్మనాలజిస్ట్ డాక్టర్ బి.శ్రీదేవి, నెఫ్రాలజిస్ట్ డాక్టర్ ప్రవీణ్ సాన వంటి వారు ఈ ఆసుత్రిలో వైద్యసేవలను అందిస్తున్నారు.

ప్రధాన వైద్య సేవలు:

1. గర్భిణులు, మహిళల సమస్యలకు నిపుణులచే చికిత్స
2. సంతానం లేనివారికి ప్రత్యేక చికిత్స
3. నార్మల్ డెలివరీలు, సిజేరియన్, లాప్రోస్కోపీ అండ్ ఓపెన్ ఆపరేషన్లు
4. నెలసరి, వైట్ డిశ్చార్జ్ వంటి స్త్రీల సమస్యలకు చికిత్స
5. అపిండిక్స్, గిలక, ఫిస్టులా, థైరాయిడ్ ఆపరేషన్లు
6. మధుమేహం, బిపి, పక్షవాతం, పచ్చకామెర్లు, విషజ్వరాలు
7. విరిగిన ఎముకలు సమస్యలు, మోకాలి మార్పిడి, తుంటి మార్పిడి
8. చెవి, ముక్కు, గొంతు ఆపరేషన్లు
9. చర్మవ్యాధులకు నిపుణులచే వైద్యం

ఆరోగ్యశ్రీ / ప్రభుత్వ పథకాల సేవలు :

1.సీజేరియన్, లాప్రోస్కోపీ, శస్త్రచికిత్సలు
2. ఇఎన్‌టి సంబంధిత ఆపరేషన్లు
3.ఆర్థోపెడిక్, జాయింట్ రీప్లేస్‌మెంట్
4.కిడ్నీలో రాళ్లు, ప్రోస్టేట్ గ్రంథి చికిత్స
5.విషజ్వరాలు, పాముకాటు, ఊపిరితిత్తుల సమస్యలు వంటి వాటితో పాటూ సాధారణ జ్వరాలకు ఇక్కడ 24 గంటలూ వైద్యం అందుతుంది. వెంటిలెటర్, సెంట్రల్ ఆక్సిజన్ సౌకర్యం, అంబులెన్స్ సేవలు, డిజిటల్ ఎక్స్‌రే, లాప్రోస్కోపీ వంటి సదుపాయాలు ఉన్నాయి. అన్ని రకాల ప్రైవేట్ ఇన్సూరెన్స్ కార్డులకు నగదు రహిత వైద్యం ఆసుపత్రిలో అందిస్తున్నారు. వివరాలకు 9247241799 నెంబర్‌ను సంప్రదించాలి.

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
ఇతరుల ప్రాణాలు కాపాడటానికి ఎల్లప్పుడు సిద్ధంగా
ఉండేవారే మన వైద్యులు... అలాంటి వైద్యులందరికీ
మా హృదయపూర్వక శుభాకాంక్షలు...
ప్రజాశక్తి శ్రేయోభిలాషి
పిఠాపురం, కాకినాడ జిల్లా

సూర్య క్లినిక్
SURYA CLINIC
ప్రజలకు మెరుగైన ఆరోగ్యం అందించేందుకు ఎళ్ళవేళలా వైద్య వృత్తిలో అమూల్యమైన సేవలు అందిస్తున్న వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
ఆర్.టి.సి. కాంప్లెక్స్ దగ్గర, గోకవరం - 533286
సెల్: 8500501194, 9959476546
స్పెషాలిటీస్: ఆర్థోపెడిక్స్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ
ఫిజియోథెరపీ & ఎక్స్‌రే, 24 గం॥లు ఫార్మశీ

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
నిత్యం ప్రజలకు వైద్యం ద్వారా సేవలందిస్తూ... అందరికీ ఆరోగ్యం అందిస్తున్న కడియం, కడియపు లంక P.H.C. వైద్యులకు, సిబ్బందికి, కడియం C.H.C. వైద్యులకు, సిబ్బందికి శుభాకాంక్షలు...
టి.నాగమణి - ఆశా వర్కర్ల సంఘం అధ్యక్షురాలు, కడియం మండలం
పి.పద్మ - సెక్రటరీ, ఆశా వర్కర్ల సంఘం, కడియం మండలం
వి.లక్ష్మి - ఆశా వర్కర్ల సంఘం, కడియం మండలం
మరియు కడియం మండలం ఆశా వర్కర్ల యూనియన్ సభ్యులు

KCDA
THE KOVVUR CHEMISTS & DRUGGISTS ASSOCIATION
Regd. No. 66 of 2003
వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే ఓ మహాశక్తిగా ప్రజలకు సేవ చేస్తున్న వైద్యులకు, వైద్య సిబ్బందికి ఇవే మా డాక్టర్స్ డే శుభాకాక్షలు...
President MADDULA SOMARAJU (Nani)
Secretary KOTLA VEERA RAGHAVULU
Treasurer MANEPALLI RAMESH

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
రోహిణి తల్లీ పిల్లల ఆసుపత్రి
ROHINI MOTHER & CHILD HOSPITAL
TOTAL CARE FOR WOMEN AND CHILDREN UNDER ONE ROOF
చందన బ్రదర్స్ దగ్గర, రోహిణి హాస్పటల్ స్ట్రీట్, అమలాపురం
Dr. V.S.S.N.MURTHY
M.D. (Anae, PGI Chandigarh), D.Ch.
Ex. Registrar, PGI Chandigarh
Ex. Registrar, NIMS, Hyderabad
Cell: 95507 37300
Dr. V.SARADA
M.B.B.S, D.G.O., D.M.R.D.,
Obstetrician, Gynaecologist,
Radiologist & Infertility Specialist
Cell: 9010771644
సంతానము లేని పిల్లల కొరకు సంబంధించిన పరీక్షలు చేసే కేంద్రం అప్పుడే పుట్టిన బరువు తక్కువగా పుట్టిన పిల్లల వైద్యం, చిన్నపిల్లలకు సంబంధించిన అత్యవసర వైద్య విభాగము

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి నరసింహనాయక్

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

జిల్లాలో పెద్దాపురం డివిజన్లో 213, కాకినాడ డివిజన్లో 172 మొత్తంగా 385 గ్రామ పంచాయతీలు న్నాయి. వర్షాకాలం ప్రారంభమైంది. త్వరలో వానలు కూడా పూర్తిస్థాయిలో కురిసే అవకాశం ఉంది జిల్లా ప్రజలకు సీజనల్ వ్యాధుల ముప్పు పొంచి ఉంది. ఈ నేపథ్యంలో వర్షాకాలంలో జిల్లాలో వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జె.నరసింహనాయక్ తెలిపారు. ప్రస్తుతం సీజనల్ అనారోగ్య సమస్యలు ఎక్కువగా బయట పడుతున్న నేపథ్యంలో ఆయన పలు అంశాలపై ప్రజాశక్తి ముఖాముఖిలో వివరించారు.

ఈ సీజన్ లో ఎటువంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది.

తేమతో కూడిన వాతావరణం, భారీ వర్షాలు, గాలులతో కూడిన వాతావరణం అనేక అంటువ్యాధులను వ్యాప్తి చేస్తుంది. వర్షాకాలంలో శరీరంలో రోగనిరోధక వ్యవస్థలు బలహీన పడతాయి. ఈ పరిస్థితిలో నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు పెరగడానికి దారితీస్తుంది. వర్షాకాలంలో అనేక వైరస్‌లు, బ్యాక్టీరియా, ఇతర సూక్ష్మక్రిములు పెరిగిపోతాయి. ఇతర సీజన్‌లతో పోలిస్తే రెట్టింపు సంఖ్యలో వ్యాధులు ప్రబలుతాయి. ఎరిగిన గాలి తేమ, తేమ బూజు, శిలీంధ్రాలు, బ్యాక్టీరియాతో సహా సూక్ష్మజీవుల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. అలాగే ప్రమాదకరమైన సూక్ష్మక్రిములు, ఇది అనేక రకాల వ్యాధుల వ్యాప్తికి దారితీస్తుంది. మలేరియా, డెంగీ, టైఫాయిడ్, చికున్ గున్యా, కామెర్లు, జలుబు, ఫ్లూ, లెప్టోస్పిరోసిస్ తదితర రోగాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది.

డయేరియా కట్టడికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి...

ఈ వ్యాధి ప్రబలే కాలంలో క్లోరిన్ కలిపిన నీటిని విధిగా తాగాలి. కాచి చల్లార్చిన నీటిని తాగినా మంచిదే. కుండ లేక బిందెల్లో చేతులు ముంచి నీటిని తాగకూడదు. కాడ గిన్నెతో నీటిని గ్లాసులో పోసుకుని తాగడాన్ని అలవాటు చేసుకోవాలి. కలుషితమైన నీరు తాగకూడదు. మంచినీటి పైపులైన్ల పగుళ్లను విధిగా మరమ్మతు చేయించుకోవాలి. మంచినీటిని విధిగా క్లోరినేషన్ చేయాలి. పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యం. చేతి పంపులు, కుళాయిల చుట్టూ పళ్ళెం ఆకారంలో ప్లాట్ ఫారాలను నిర్మించుకోవాలి.

వైరస్‌ల ప్రభావం ఆరోగ్యంపై ఎలా ఉంటుంది...

వర్షాలు కురుస్తున్నందున వైరస్ ప్రభావం ఎక్కువ ఉంటుంది. దగ్గు, జలుబుతో మొదలై జ్వరం వస్తుంది. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉంటే వాంతులు,విరేచనాలు ఎక్కువై ప్రమాదం భారిన పడే అవకాశం ఉంది. వృద్ధుల్లో శ్వాసకోశ వ్యవస్థపై ప్రభావం పడుతుంది. ఆయాసం పెరుగుతుంది. చిన్నపిల్లల్లో జ్వరం ఎక్కువగా వస్తే మూర్ఛపోయే అవకాశాలు ఉంటాయి. నిల్వ ఉన్న ఆహార పదార్థాలు తినకూడదు. ఇంటి ఆవరణంలో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు పాటించాలి. దీని వల్ల వైరస్‌లు వ్యాపించవు. కలుషితమైన నీటిని తాగడం వల్ల కూడా శరీరంలోకి వైరస్ వ్యాపిస్తుంది.

ఎటువంటి ఆహార నియమాలు పాటించాలి.?

నిల్వ ఉన్న ఆహారాన్ని తినకూడదు. భోజనానికి ముందు, మల విసర్జనకు తర్వాత చేతులను శుభ్రం చేసుకోవాలి. బహిరంగ మల విసర్జన చేయకూడదు. ఇంటి పరిసరాల్లో మురుగునీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి. వ్యక్తిగత, పరిశుభ్రత చాలా ముఖ్యం. ఏదైనా ప్రాంతంలో డయేరియా ప్రబలితే వెంటనే ప్రభుత్వ వైద్యులకు సమాచారం ఇవ్వాలి.

వ్యాధుల నుంచి రక్షణకు ఏం చేయాలి?

వ్యక్తిగత శుభ్రతతో పాటూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. దోమలు కుట్టకుండా చూసుకోవాలి. కాచి చల్లార్చిన నీటినే తాగాలి. నీటిని మరిగించి తినడానికి ముందు పండ్లు, కూరగాయలను బాగా కడగాలి. ఆహార పదార్థాలు వేడిగా ఉన్నప్పుడే తీసుకోవాలి. వంట పాత్రలపై మూతలు పెట్టాలి. బయట ఆహారానికి దూరంగా ఉండాలి. చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా వేయాలి